


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
బుధవారం | నవంబర్ 29 2023 | www.navatelangana.com

ముగిసిన ప్రచార పర్వం

అగిన డప్పు దరువులు.. మైక్ సౌండ్స్

- నిశబ్దంగా వీధులు..
- సభలు, సమావేశాలు, రోడ్ షోలకు బ్రేక్
- అమలులోకి 144 సెక్షన్
- నెల రోజుల ప్రచారానికి తెర
- ఓటర్లను ఆకట్టుకునేందుకు నాయకులు నానా అవస్థలు
- రోజు రోజుకూ మారుతున్న సర్వేలు
- ఉత్కంఠ బరితంగా మారిన ఎన్నికల వాతావరణం



అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. మంగళవారం సాయత్రం 5గంటలకు గడువు ముగియడంతో ప్రచారానికి తెర పడింది. నాయకులు గడువు లోపే తమ ప్రచారాన్ని ముగించారు. చివరి రోజు పలు చోట్ల కీలక నేతలు ప్రచారం చేయగా.. పలు చోట్ల అభ్యర్థులు తమ బలాన్ని నిరూపించుకునేందుకు ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించారు. ప్రచారం ముగియడంతో మైక్ సౌండ్స్, డప్పు దరువులు ఆగాయి. ప్రచార రథాలకు బ్రేక్‌లు పడ్డాయి. సైలెంట్ పీరియడ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా ఎలక్షన్ కమిషన్ 144ను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే మిగిలిన సమయం కీలకం కావడంతో ఓటర్లు ప్రసన్నం చేసుకోవడానికి పార్టీలు నానా అసవ్థలు పడుతున్నాయి. రోజు రోజుకూ సర్వేల ట్రెండ్ మారడంతో ఉత్కంఠ నెలకొంది. నేతల నెల రోజుల కష్టానికి ఎలాంటి ఫలితం దక్కుతుందో వేచి చూడాలి.

నవతెలంగాణ-
రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

2లో...



సాధారణ అబ్జర్వర్ల సమక్షంలో పోలింగ్ సిబ్బంది థర్డ్ ర్యాండమైజేషన్

- రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి భారతి హొలీకేరీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజెషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హొలీకేరీ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ థర్డ్ ర్యాండమైజెషన్ ప్రక్రియ నిర్వహించారు. సాధారణ పరిశీలకులు చంద్రకాంత్ కృష్ణారావు డాంగే ఐఎఎస్, నినమ, ఐఎఎస్, రామ్ కుమార్, ఐఎఎస్, త్రైతలంగ్ పమేయ ఐఎఎస్‌లు ర్యాండమైజెషన్‌ను నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓపీఓలతో కూడిన బృందాలను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే పలు విడతలుగా ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్‌తో పోలింగ్ నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహించడం కలెక్టర్ పరిశీలకుల దృష్టికి తెచ్చారు. జిల్లాలోని ఎనిమిది సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 3,453 పోలింగ్ కేంద్రాలు ఉండగా, మొత్తం 15,212 మిగతా 2లో...

సీపీఐ(ఎం)ను గెలిపిద్దాం.. చరిత్రను తిరగరాద్దాం

- గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం
- పోరాటాల బావుటను ఎగిరేద్దామని ప్రతిన
- కనీస వేతనం, ఉద్యోగ భద్రతకు అండగా సీపీఐ(ఎం)
- ఓటు అడిగే హక్కు వారికే ఉంది
- ఆలోచించి తీర్పునిస్తే భవిష్యత్తు పోరాటాలకు వారధి
- సీపీఐ(ఎం)ను గెలిపించి.. ప్రజా పోరాటాలు బలపర్చాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్య





పోరాటాల గడ్డపై సీపీఐ(ఎం) మరోసారి ఎర్రజెండా ఎగురవేసేందుకు ఈ ఎన్నికల్లో బరిలోకి దిగింది. నామినేషన్ మొదలు.. ప్రచారం చివరి రోజు వరకు నియోజకవర్గంలో ప్రచార జోరు కొనసాగింది. ఈ ప్రచారంలో కేంద్ర, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించారు. ప్రతి గడపనూ తట్టి గత ఉద్యమాలు.. విజయాలు.. భవిష్యత్ కార్యాచరణను వివరించారు. ఎర్రజెండాతోనే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజల్లో ఆలోచనలు రేకెత్తించారు. ప్రధాన పార్టీలకు దీటుగా తమ ప్రచారాన్ని నిర్వహించారు. సీపీఐ(ఎం)ను గెలిపించి.. ప్రజా పోరాటాలు బలపర్చాలని ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్య ప్రజలను కోరారు.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

2లో...

పూలే స్ఫూర్తితో మనువాద బీజేపీని ఓడించండి

- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, స్కైలాబ్‌బాబు
- పూలే దంపతులే మార్గ దర్శకులు
- కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి



8లో...

పైలెట్ రోహిత్‌రెడ్డి గెలుపు ఖాయం

- రోహిత్‌రెడ్డి గెలుపు ఢిల్లీ దాకా వినిపించాలి
- సినీ హీరో మంచు మనోజ్
- తాండూర్ బైక్ ర్యాలీ సక్సెస్



6లో...

సాధారణ అబ్జర్వర్ల సమక్షంలో పోలింగ్ సిబ్బంది థర్డ్ ర్యాండమైజేషన్

(మొదటి పేజీ తరువాయి)

మందిని పోలింగ్ విధుల కోసం నియమించినట్టు తెలిపారు. 20 శాతం రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గం పరిధిలో పోలింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఐదు పోలింగ్ కేంద్రాల చొప్పున మహిళా బృందాలను, ఒక వికలాంగ బృందం, ఒక యువతతో కూడిన పోలింగ్ బృందాలను ఎంపిక చేసినట్టు వివరించారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజెషన్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి రాజేశ్వర్‌రెడ్డి, ఆర్‌ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం



- బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, మోహన్ గౌడ్ నాయకులు, కార్యకర్తలతో కలిసి అభ్యర్థి గాంధీ శేరిలింగంపల్లి డివిజన్‌లో ద్విచక్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నమని, రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామ రక్ష అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్టు తెలిపారు. అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌ను గెలిపించాలి

- బీఆర్ఎస్ నర్కూడ గ్రామ కమిటీ అధ్యక్షులు నీరటి శేఖర్



నవతెలంగాణ - శంషాబాద్

కారు గుర్తుకు ఓటేసి రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ. ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మండల పరిధిలోని నర్కూడ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మీరటి శేఖర్ నీరటి శేఖర్ అన్నారు. మంగళవారం గ్రామంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గురించి ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజాభిమానంతో మూడుసార్లు గెలిచిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను గెలిపిస్తే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగం నరసింహ, నీరటి మహేష్, గుండాల విశ్వనా థం, హీరేకార్ శివాజీ, లింగం భిక్షపతి, పర్వతం వెంకటయ్య, లింగం నవీన్, చెంగలి రాజు, బల్లెపు రాజు, పి. నరసింహ గౌడ్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

నన్ను గెలిపించండి

- కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

తన కోసం కాంగ్రెస్ కార్యకర్తలు ఇన్నాళ్లు చేసిన కృషి చాలా గొప్పదని, ఈ సారి తనను వికారాబాద్ ఎమ్మెల్యేగా గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. గతంలో తను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే వికారాబాద్ అభివృద్ధి చెందిందన్నారు. మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. మిగిలిన సమయంలో కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేసి తన గెలుపునకు కృషి చేయాలని కోరారు. తను గెలిస్తే ఐదేండ్లు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. చేయి గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

ముగిసిన ప్రచార పర్వం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని ఎన్నికల ప్రచారం వేరు.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎన్నికల ప్రచారం వేరు అన్నట్టుగా ఈ నెల రోజుల పాటు ఎన్నికల ప్రచారం జరిగింది. రాష్ట్రంలో అన్ని జిల్లా కంటే రంగారెడ్డి జిల్లాలో చాలా ఖర్చుతో కూడిన ఎన్నికల ప్రచారం కొనసాగింది. హైదరాబాద్ శివారు ప్రాంతం కావడంతో ఈ ప్రాంతంలో అత్యధిక సీట్లు సాధించాలని, అన్ని పార్టీల అగ్రనాయకత్వం ఈ జిల్లాపై కన్నేశాయి. హోరాహోరాగా ప్రచారం కొనసాగించాయి. దేశంలోని ముఖ్య నేతలంతా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేశారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో సభ పెడితే.. బీజేపీ దేశ ప్రధాని మోడీని రంగంలోకి దింపి బహిరంగ సభ పెట్టి.. ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ప్రజలను మచ్చిక చేసుకోవడంతో ఎవరికి.. ఎవరు తక్కువ కాదు అన్నట్లు.. తమ తమ స్థాయిలో ప్రజలను ఆకర్షించే నేతలతో సభలు నిర్వహించారు.

బీఆర్ఎస్ అభ్యర్థుల ఆశీర్వాద సభలకు సీఎం కేసీఆర్ దాదాపు ఉమ్మడి రంగారెడ్డి ఒకట్రెండు నియోజకవర్గాలు తప్ప అన్ని సభలకు హాజరయ్యారు. కేసీఆర్‌కు దీటుగా కాంగ్రెస్.. ఏకంగా ఏఐసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ జాతీయ నాయకులను దింపింది. తాము ఏమీ తక్కువ లేమని పోటీపడి మరి బీజేపీ కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల సీఎంలను ఎన్నికల ప్రచారానికి వాడుకుంది. జిల్లాలో పోటీపోటిగా తగ్గేదేలే అన్నట్లు కొనసాగింది.


ఆయా పార్టీలు ఎన్ని సభలు పెట్టిన.. రోడ్ షోలు చేసినా ప్రజలు తమ ఓటు ఎవరికి వేయాలో ఒక అంచనాతో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ప్రజలను అకర్షించేందుకు అభ్యర్థులు పడ్డ తపన ఒక ఎత్తు అయితే.. ప్రస్తుతం ఉన్న సమయంలో ఓటర్లు కాపాడుకోవడమే అభ్యర్థులకు పెద్ద టాస్క్‌గా మారింది.

అయితే కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం నువ్వా-నేనా.. అన్నట్టే కొనసాగుతోంది. మహేశ్వరం నియోజకవర్గంలో త్రిముఖ పోటీ కనబడుతుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటాపోటీ ఉంది. షాద్‌నగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య యుద్ధం మొదలైంది. రాజేందర్‌నగర్‌లో బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పోటీ నెలకొంది. తాండూరు, కొండగల్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య హోరాహోరి పోరు ఉండనుంది. పరిగిలో కూడా కాంగ్రెస్ తగ్గేదేలే అన్నట్టుగా బీఆర్ఎస్ తల బడుతోంది. ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య గట్టిపోటి ఉంది. ఏదిఏమైనా నెలరోజుల పాటు ప్రచారంలో నేతలు తీవ్రంగా కష్టపడ్డారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా పోటాపోటీ ప్రచారం నిర్వహించారు. వీరి కష్టానికి ఎలాంటి ఫలితం లభిస్తుందో వేచిచూడాలి.

సీపీఐ(ఎం)ను గెలిపిద్దాం.. చరిత్రను తిరగరాద్దాం



సీపీఐ(ఎం) గెలిపించి.. ప్రజా పోరాటాలు బలపర్చాలి : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్య



ఇబ్రహీంపట్నం గడ్డపై సీపీఐ(ఎం)ను గెలిపించి ప్రజా పోరాటాలు బలపర్చాలని ఎమ్మెల్యే అభ్యర్థి పి.యాదయ్య ప్రజలను కోరారు. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాల అధ్వర్యంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. పదివేల ఎకరాల ప్రభుత్వ భూములకు పేదలకు పంచిన ఘనత సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలకే దక్కిందన్నారు. గడిచిన 15 ఏండ్లలో ఆ భూములను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమల పేరుతో వెనక్కి తీసుకున్నాయని చెప్పారు. 2013 భూ సేకరణ చట్టాన్ని తుంగలో తొక్కి భూ నిర్వాసితులకు చాలీచాలని పరిహారం మాత్రమే అందజేశారన్నారు. మరోవైపు ప్రభుత్వ, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై నిర్వహిస్తున్న పోరాటాలకు కమ్యూనిస్టులు మాత్రమే అండగా నిలిచారన్నారు. అధికార బీఆర్ఎస్, బీజేపీ ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ సైతం ఆ పక్షాలను పట్టించుకోలేదని అన్నారు. ఈ ఎన్నికల్లో డబ్బు, మద్యం ఎర చూపుతూ ఓట్లను వ్యాపారమయంగా మార్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో గత 15 ఏండ్లుగా అధికారంలో లేకపోయినా ప్రజా పోరాటాల ఎజెండగా చేసుకొని ప్రజాక్షేత్రంలో నిలుస్తున్నా మని చెప్పారు. గడిచిన ఏడాది కాలంగా నిర్వహించిన పోరాటాలే నిదర్శనమన్నారు. అంగన్‌వాడీ, ఆశ, పంచాయతీ, మున్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికులే కాకుండా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించిన పోరాటాల నిదర్శనమన్నారు. పేదలు వేసుకున్న గుడిసెలను ధ్వంసం చేయడమే కాకుండా కేసులు బనాయించిందని గుర్తు చేశారు. ఈ తరుణంలో ఆయా రంగాలు ఎవరు పక్షాన నిలుస్తారో ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు. ఈ ప్రాంతంలో మరోమారు కమ్యూనిస్టులను గెలిపిస్తే పోరాటాలకు మరింత బలం చేపడుతుందని గుర్తు చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వం కలిగిన ప్రజలు ఉన్నారు. ఈ నియోజకవర్గంలో మూడుసార్లు సీపీఐ(ఎం)కు పట్టం కట్టారు. ఆయా సందర్భాల్లో ఈ నియోజకవర్గ సమస్యలే ప్రధాన ఏజెండగా సమరశీల పోరాటాలను నిర్వహించి విజయం సాధించారు. మరోసారి ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా పి.యాదయ్య ఎన్నికల బరిలో నిలిచారు. సుమారు 15 రోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ప్రచారం నిర్వహించింది. రాష్ట్ర స్థాయి నాయకుడు ఒక్కో గ్రామీణ ప్రాంతానికి బాధ్యతలు తీసుకొని పని చేశారు. ప్రధానంగా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ప్రచారంలో ప్రముఖ భూమిక పోషించారు. బహిరంగ సభలో ప్రజలను ఉత్తేజపరిచారు. ప్రభుత్వ విధానాలపై తూర్పారబట్టా రు. బూర్జవా పార్టీలకు కమ్యూనిస్టులకు ఉన్న తేడాను విప్పి చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటిని కలుస్తూ సీపీఐ(ఎం) నిర్వహించిన పోరాటాలు భవిష్యత్ కార్యాలను ప్రజల కు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీపీఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జయలక్ష్మి, స్కైలాబ్ బాబు, జిల్లా నాయకురాలు కవిత, ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం సాగించారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు ఎర్రజెండా అండ..

సీఐటీయూ ఆధ్వర్యంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, విద్యా రంగంలో పని చేస్తున్న సీఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు ఇటీవల తమ హక్కుల సాధన కోసం సుదీర్ఘ కాలం పాటు సమ్మె నిర్వహించారు. ఇదే కాలంలో అంగన్‌వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు మున్సిపల్, పంచాయతీ కార్మికులు సుమారు నెలరోజుల పాటు సమ్మె చేశారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం దిగి రాలేదు. ఈ సమ్మెలకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటించడమే కాకుండా చివరికంటా వారి పక్షాన నిలిచింది. ఈ ఉద్యమాలకు సీపీఐ(ఎం) బాసటగా నిలిచింది. అందు కని ఆయా రంగంలో కార్మికులు సీపీఐ(ఎం) పక్షాన నిలవాలని, తన ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రంగా చేసుకొని అభ్యర్థి ప్రచారాన్ని కొనసాగించారు. చివరి రోజు సైతం ఆయా రంగాలను కలుస్తూ ఓట్లను అభ్యర్థించారు.

గడప గడపనూ తొక్కిన సీపీఐ(ఎం) శ్రేణులు

ఎన్నికల్లో ఒంటరి పోరు చేస్తున్న సీపీఐ(ఎం)ను గెలిపించాలని ఆ పార్టీ శ్రేణులు గడప గడపనూ తొక్కారు. కరపత్రాలు పంచుతూ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్య పోరాట పటిమను గుర్తు చేస్తూ పార్టీ గెలుపే ధ్యేయంగా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రధాన పార్టీలకు సవాల్ చేస్తూ తన ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. డబ్బు, మద్యం ఏరులై పారిస్తున్నా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌కు ధీటుగా కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రచార పర్వాన్ని కొనసాగించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన బైక్ ర్యాలీనీ విజయవంతమైంది. ఆ పార్టీ నిర్వహించిన రోడ్ షోలకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కరత్, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, కర్నూలు మాదిన మాజీ శాసనసభ్యులు గఫూర్ హాజరయ్యారు.







బీఆర్ఎస్, బీజేపీలు దొందూదొందే..

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్


సర్దార్నగర్ మార్కెట్లో మహిళను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అడుగుతున్న భీంభరత్

నవతెలంగాణ-షాబాద్

కేంద్ర, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందేనని కాంగ్రెస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్నగర్ సంతలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్రెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్రెడ్డి, రాంరెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి అప్పటి యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కృతజ్ఞతగా సోనియమ్మకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి కానుకగా ఇద్దామన్నారు. కాంగ్రెస్ గెలుపుతోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సరైన న్యాయం జరుగుతోందన్నారు. తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను తప్పకుండా నెరవేర్చుతామన్నారు. ధరణీ పేరుతో పేద ప్రజల భూములను లాక్కొని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అధికారంలోకి వస్తే ఒకే ఇంట్లో ఇద్దరు అర్హులు ఉంటే కూడా ఇద్దరికీ పింఛన్లు అందిస్తామన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తామన్నారు. చేవెళ్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి పాటుపడతానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, మల్లేష్, టీపీసీసీ మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి అశ్వక్అలీ, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అశ్విని, నాయకులు వెంకటేశ్వర్రెడ్డి, రవీందర్, అక్షరాపాషా, పీసరి వెంకట్రెడ్డి, విజయకుమార్రెడ్డి, పెంటారెడ్డి, వెంకట్రెడ్డి, మహేందర్రెడ్డి, యాదయ్య, నర్సింహులు, చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాంరెడ్డి, జాకీర్హుసెన్, అంజనేయులుగౌడ్, శ్రీనివాస్, భార్గవరామ్, చిన్నయ్య, రవీందర్రెడ్డి, విఠల్ రెడ్డి, రషీద్పటేల్, బుడ్డయ్య, సుభాష్రెడ్డి, గౌరీశ్వర్, వెంకటేష్, రఘు, మాజీ సర్పంచులు చెన్నయ్య, యాదగిరి, బుచ్చయ్య, సత్యనారాయణ, రవీందర్నాయక్, రవి, పెంటయ్య, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




కాంగ్రెస్ పాలనలో మూడు కొట్లాటలు.. ఆరు కేసులు

- గ్రామాల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమిలేదు
- కండ్ల ముందున్న అభివృద్ధి చూసి ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య

నవతెలంగాణ-చేవెళ్ల

కాంగ్రెస్ పాలనలో మూడు కొట్లాటలు, ఆరు కేసులతో నాయకులకు పోలీస్ స్టేషన్ పైరవీలు తప్పా అభివృద్ధిపై సోయే ఉండేది కాదనీ, బీఆర్ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల మండలంలోని పామెన, అల్లవాడ, జాలగూడ తదితర గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్కు ఓటేసి 60 ఏండ్ల గోస మళ్లీ పడొద్దన్నారు. కాంగ్రెస్ను నమ్మిన కర్నాటక ప్రజలు, రైతులు ఆగమవుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. కండ్ల ముందు కనబడుతున్న అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. బిఆర్ఎస్ గెలిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. నిరుపేద మహిళ కోసం సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3000, రైతు బీమా తరహాలో ప్రతి పేదవారికీ రూ.5లక్షలు, రూ.400కే గ్యాస్ సిలిండర్, తెల్ల రేషన్ కార్డు ఉన్న 93 లక్షల మంది లబ్దిదారులకు సన్నబియ్యం, ఇండ్లులేని పేదవారికి పక్కా ఇండ్ల నిర్మాణం, ప్రస్తుతం ఇస్తున్న ఆసరా పింఛన్ రూ.4000, వికలాగులకు రూ. 6000, రైతుబంధు 16 వేల రూపాయలు, మహిళా సమైఖ్యలకు భవనాల నిర్మాణం వంటి పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఇదే ఉత్సాహంతో ఈ నెల 30వ తేదీ వరకూ కొనసాగించి, కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపిస్తే ఓటు వేసిన వారంతా గర్వపడేలా అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, చేవెళ్ల జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ మిట్ట రంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, నరహరి రెడ్డి, కొత్త కాపు శ్రీలత ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి, నడిమొళ్ల లావణ్యాశంకర్, మోహన్ రెడ్డి, వెంకటేశం గుప్తా, ఎంపీటీసీ సత్యనారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్రాజు, మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్గని నరేందర్ గౌడ్, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, అల్లవాడ గ్రామ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, వెంకటేష్, మాజీ డైరెక్టర్ యాదగిరి, ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రమణారెడ్డి, ఎదిరి రాములు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మోకిలాలో అవకతవకలపై విచారణ చేపట్టిన డీఎల్పీవో



నవతెలంగాణ-శంకర్పల్లి

మోకిలా గ్రామ పంచాయతీలో జరిగిన అవకతవకలపై డీఎల్పీవో అమృత విచారణ చేపట్టారు. మోకిలా సర్పంచ్ సుమిత్రా మోహన్ రెడ్డి ఫిర్యాదు మేరకు మంగళవారం ఆమె మండల పంచాయతీ అధికారి గీతతో కలిసి రికార్డులను పరిశీ లించారు. పంచాయతీ పాలకవర్గం సభ్యులతో సమావేశమై వారి అభి ప్రాయాలు తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామస్తులతో ముచ్చటించి విషయలపై ఆరా తీశారు. 270 ఇండ్లకు గ్రామ పంచాయతీ సెక్రటరీ లక్ష్మి తులసి జీరో టాక్స్గా చేయడం జరిగిందనీ వారు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీ రూ.20 లక్షలు నష్టపోవాల్సి వస్తున్నదని గ్రామస్తులు డీఎల్పీవోతో ఆవేదన వ్యక్తం చేశారు. మోకిలాలో కొత్తగా కట్టిన ఇండకలరే అసైమెంట్ చేయకుండానే డబ్బులు వసూళ్లు చేసినట్టు గ్రామస్తులు ఆరోపించారు. కాగా డీఎల్పీవో అమృత మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మోకిలా గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించడం జరిగిందని, అదేవిధంగా పాలకవర్గం గ్రామస్తులతో సమావేశమై పూర్తి వివరాలను తెలుసుకున్నట్టు వివరించారు. జరిగిన సంఘటనపై పూర్తి నివేదికను తయారు చేసి జిల్లా కలెక్టర్కు అందించనున్నట్టు ఆమె తెలిపారు.

ఘనంగా వార్డు సభ్యులు ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-శంకర్పల్లి

మిర్జాగూడ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డి నగర్ కాలనీకి చెందిన వార్డు సభ్యులు వై ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్నేహితులు అభిమానులు కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో అంజి రాజు, పెద్దులు ఆనందు, కొండయ్య, హనుమంతు, శ్రీకాంత్, అనిల్, నరసింహ అజయ్, చింటూ, భాగయ్య, అలివేలు, లక్ష్మి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.




నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
బుధవారం | నవంబర్ 29 2023 | www.navatelangana.com

జ్యోతిరావుపూలే దేశానికి చేసిన సేవలు మరువలేనివి

ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోల్ నర్సింహులు

నవతెలంగాణ-షాబాద్

భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహాత్మ జ్యోతిరావుపూలే చేసిన సేవలు మరువలేనివని ప్రజాచైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాపోల్ నర్సింహులు అన్నారు. మంగళవారం జ్యోతిరావుపూలే వర్థంతి సందర్భంగా షాబాద్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూలే గొప్ప సంఘసంస్కర్త. ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. మహిళల విద్యకోసం ఎంతో పోరాటం చేసిన మహనీయుడని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాగలో నడుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్‌రెడ్డి, వెంకటేష్, విశ్వం చందు, నర్సింహులు, రాములు తదితరులు పాల్గొన్నారు.



షాబాద్‌లో జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు లర్పిస్తున్న రాపోల్ నర్సింహులు



కుర్మిద్ధ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, తదితర నాయకులు

ఓటర్లంతా ప్రశ్నించే ఎర్రజెండాను మరువద్దు

- ఫార్మాను వ్యతిరేకించింది సీపీఐ(ఎం) పార్టీనే..
- ప్రజల సంక్షేమాన్ని మరిచిన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలి
- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య గెలిపించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.భూపాల్

నవతెలంగాణ-యాచారం

ఫార్మాసిటీ భూసేకరణను మొట్టమొదటగా వ్యతిరేకించిన పార్టీ ఎర్రజెండానేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.భూపాల్ అన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ధ, చిన్న తుండ్ల, ధర్మన్నగూడ, మేడిపల్లి, మంతన్‌గౌరెల్లి, నల్లవెల్లి, చింతపట్ల, గున్‌గల్ గ్రామాల్లో సీపీఐ(ఎం) నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్య గుర్తు సుత్తి కొడవలి నక్షత్రంకు ఓటే యాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని మండిపడ్డారు. ఒక్క పేదవానికి కూడా ఇల్లు ఇవ్వలేదని, రేషన్ కార్డు రాలేదన్నారు. ఫార్మాసిటీకి వ్యతిరేకంగా సీపీఐ (ఎం) ఎన్ని ఉద్యమాలను చేసిందని, నాయకులు ప్రభుత్వాన్ని ఎదిరించి జైల్లోకెళ్లిన సంఘటనలు కూడా అనేకం ఉన్నాయని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కిషన్ రెడ్డి రైతుల సమస్యలను పట్టించుకోకుండా, రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని ప్రోత్సహించారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఆయన సొంత వ్యాపారమే తప్ప ఏనాడు ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు.గ్రామాల్లో అనేక సమస్యలతో బడుగు, బలహీన వర్గాల ప్రజలంతా వివిధ సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యలు పరిష్కరించే నాధుడే కరువయ్యారని వివరించారు. ప్రజలంతా ఆలోచించి ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యకు మొదటి ప్రాధన్యతనిచ్చి, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామచందర్, పి. అంజయ్య, మండల కమిటీ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, ఎం జె వినోద్‌కుమార్, శ్రీమన్‌నారాయణ, ఉడుతల జంగయ్య, సర్పంచులు మండల భాషయ్య, సీపీఐ(ఎం)నాయకులు, చల్ల నరసింహ, సత్యం, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసే ప్రతి ఓటూ నిరుపేదలకు ఉపయోగపడాలి

- ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటు వేయాలి : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య
- కా.పాషా,నరహరిల స్ఫూర్తితో పోరాటాలు చేస్తున్నాం
- ఆశీర్వదిస్తే అసెంబ్లీలో ప్రశ్నించే గొంతుకనౌతా : సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య
- నియోజకవర్గంలో భూములు పంచిన ఘన చరిత్ర సీపీఐ(ఎం)దే : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్



నవతెలంగాణ-మంచాల

మీరు వేసే ఓటు భూ కబ్జాదారులకు కాకుండా,పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య అన్నారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు డబ్బుల సంచులతో, మద్యంతో వచ్చి ఓట్లను కొని అధికారం రావాలని చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి 15 ఎండ్లుగా ఎమ్మెల్యేగా ఉండి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగావిఫలమై యారనీ, కానీ ఆస్తులు మాత్రం విపరీతంగా సంపాదించుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా మలక్‌పేట్ నియోజకవర్గంలో పదేండ్లుగా ఉండి కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించుకున్నిరని అన్నారు. వీరిద్దరూ మరిన్ని ఆస్తులు సంపాదించుకోవడం కోసం పోటీ పడుతున్నారని అన్నారు.

మీరు వేసే ఓటు భూ కబ్జా దారులకు, దోపిడీ దారులకు ఉపయోగ పడకూ డదన్నారు. ఓటర్లు అందరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యకు మొదటి ప్రాధన్యతతో ఓట్లు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగ డాల యాదయ్య మాట్లాడుతూ కా. పాషా, నరహరిల స్ఫూర్తితో 30 ఏండ్ల క్రితం ఎత్తిన ఎర్రజెండాను దించకుండా పీఎసీ చైర్మెన్‌గా, ఎంపీపీగా, జడ్పీటీసీగా ప్రజలకు సేవ చేస్తూ ,పార్టీ పిలుపు మేరకు ప్రజా సమస్యలపై, స్థానిక సమస్యలపై, భూ సమస్యలపై పోరాటం చేస్తున్నానని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజార్టీతో తనను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే, అసెంబ్లీ లో ప్రశ్నించే గొంతుకనై ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో భూములు పంచిన చరిత్ర సీపీఐ(ఎం)దేనని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలం నుంచి నేటి వరకూ వేల ఎకరాల భూములు పంపిణీ చేశారని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలన్నా, ప్రభుత్వ భూములు పంచాలన్నా, ఇండ్ల స్థలాలు కావాలన్నా, స్థానిక సమస్యలు పరిష్కారం కావాలన్నా ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యకు మొదటి ప్రాధన్యతతో ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, స్కైలాబ్ బాబు, వెంకట్రాములు, భూపాల్, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.జంగారెడ్డి, నాయకులు జయలక్ష్మి, ధర్మ నాయక్, మండల కార్యదర్శి నాగిల్ల శ్యాంసుందర్, జిల్లా కమిటీ సభ్యులు కె. శ్రీనివాస్ రెడ్డి, డి.రాంచందర్, కె.జగన్, మాజీ జడ్పీటీసీ కె.కవిత, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.రాజు, డి.మమత, పి.కృష్ణ, ఆరుట్ల గ్రామ కమిటీ కార్యదర్శి పుల్లగళ్ళ గోపాల్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మార బుగ్గ రాములు, మండల కమిటీ సభ్యులు నూకం రవి, డాక్టర్ కొండి గారి బుచ్చయ్య, జపాల్ సర్పంచ్ సయ్యద్ నాహీద రావుఫ్, ఎంపీటీసీ లట్టుపల్లి చంద్ర శేఖర్‌రెడ్డి, లెనిన్, హాఫిజ్ పాషా, యాదయ్య, కె..జంగయ్య, ఎండీ ఫాయస్ పాషా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయ్యాలి

- సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కె. జగదీశ్వర్, ఎండీ ఫయాస్

నవతెలంగాణ-మంచాల

ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కాంటే కార్ జగదీశ్వర్, ఎండీ ఫయాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అసెంబ్లీకి పంపాలంటే, ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు మొదటి ప్రాధన్యతతో ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిత్రం నాగరాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
బుధవారం | నవంబర్ 29 2023 | www.navatelangana.com

'పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలి'



నవతెలంగాణ-పరిగి

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 29వ తేదీన ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చే ఉద్యోగులందరూ ఉదయం 8:00 గంటలకు ఫెసిలి టేషన్ సెంటర్‌కు చేరుకొని పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని, వెంటనే ఉదయం 9:00 గంటలకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు చేరుకోవాలని సూచించారు. విధులకు ఆలస్యంగా లేదా గైరాజరు అయినట్లయితే ఎన్నికల నిబంధనల ప్రకారం తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి







● మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్

నవతెలంగాణ- ధారూరు

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అల్లీపూర్, నాగరం, డీకే తండా, అల్లాపూర్, గ్రామాల్లో వికారాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మంగళవారం ఎన్నికల సందర్భంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలోకు వివరించారు. ఆయన మాట్లాడుతూ..ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని, సోనియా గాంధీ రుణం తీర్చాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆడపిల్ల పెళ్లికి ఒక లక్ష ఒక వెయ్యి పద ఆరు రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు. అంబేద్కర్ అభయ అస్థం పేరిట రూ.12 లక్షలు దళితులకు ఇస్తామన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ అందిస్తామన్నారు. ఏడాదికి రూ. 15000 రైతులకు సాయం అందజేస్తామని పేర్కొన్నారు. కౌలు రైతులు భూములకు పట్టాలు పంపిణీ చేస్తారన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి తమను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో డబ్బు కట్టల లొల్లి



● పట్టుకుని పోలీసులకు అప్పగించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు కొందరు కట్టల కట్టల డబ్బులతో కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో పట్టుబ డ్డారు. మంగళవారం ఉదయం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అనుమానిత వ్యక్తులను పట్టుకొని పరిశీలించగా వారి వద్ద కట్టలు కట్టల రూపాయలు లభించడంతో వారిని పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. ఒక్కొక్కరి వద్ద సుమారు రూ.2 నుండి 7 లక్షల వరకు డబ్బులున్నట్లు కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు.

ఇద్దరి నుండి రూ.7.21లక్షలు స్వాధీనం



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని కల్కోడ గ్రామంలో మంగళవారం ఉదయం గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తుల నుండి గ్రామస్తుల సమాచారం మేరకు రూ.7లక్షల 21 వేలను స్వాధీనం చేసుకుని సీఐ ఆంజనేయులు సమక్షంలో సీజ్ చేసినట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



● తహసీల్దార్ పురుషోత్తం

నవతెలంగాణ-దోమ

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును విధిగా ప్రశాంతమైన వాతవరణంలో వినియోగించుకోవాలని తహసీల్దార్ పురుషోత్తం అన్నారు. సార్వత్రిక ఎన్నికలకు నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసి బూత్ సెంటర్లను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ..మండల వ్యాప్తంగా మొత్తం 45 బూత్ ఉండగా అందులో 41,901 మంది ఓటర్లు ఉన్నారని పురుషులు 21,182 ఉండగా, స్త్రీలు 20,719 మంది ఉన్నారని చెప్పారు. ప్రతి బూత్‌లో ఓటర్లకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ఓటరు విధిగా ఓటు హక్కు వినియోగించు కునేందుకు శ్రద్ధ చూపాలన్నారు. బుధవారం మధ్యాహ్నం వరకూ ప్రతి బూత్ కేంద్రాలకూ ఎన్నికల సిబ్బంది, పోలీసులు చేరుకుంటారని ఎన్నికల సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ చోటు చేసుకోకుండా భారీ బందోబస్తూ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ సూదర్శన్, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లూ పూర్తి

- వృద్ధులు, వికలాంగులకు చక్రాల కుర్చీలు ఏర్పాటు
- ప్రజాస్వామ్యానికి పునాది ఓటు
- స్వేచ్ఛగా నిర్భీతిగా నైతికతతో 100శాతం ఓటింగ్‌లో పాల్గొందాం
- తాండూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవోఎం.శ్రీనివాసరావు



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామని తాండూరు ఎన్నికల అధికారి శ్రీనివాసరావు తెలిపారు. తాండూరు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు ఈసీఐఎల్ ఎంసీ మోడల్ నూతన ఈవీఎం యంత్రాలతో సర్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. తాండూరు నియోజకవర్గంలో 269పోలింగ్ స్టేషన్‌లకుగాను 269 ఈవీఎం యంత్రాలు, అదనపు ఈవీఎం యంత్రాలు 107లతో ఎన్నికలు జరపడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. సెక్టోరల్ అధికారులు-23, రూట్ అధికారులు-23, ప్రిసైడింగ్ అధికారులు-269, అదనపు సిబ్బంది-41, సహాయ ప్రిసైడింగ్ అధికారులు-269, అదనపుసిబ్బంది-39, ఇతర పోలింగ్ అధికారులు-538, అదనపు సిబ్బంది-80, సూక్ష్మ పరిశీలకులు ఏర్పాటు చేశారన్నారు. 54 సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాలు, వెబ్ కాస్టింగ్ సిబ్బంది-173, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు-18, స్టాటిస్టిక్స్ సర్వేలన్స్ టీంలు-10, వీడియో సర్వలైన్స్ టీంలు-1,వీడియో వీవింగ్ టీం-1, అకౌంటింగ్ టీం-1, పోలింగ్ లోకేషన్ నోడల్ అధికారులు-155లతో ఎన్నికలకు సమాయత్తమయ్యారని తెలిపారు. ప్రజలందరూ స్వేచ్ఛగా నిర్భీతిగా నైతికతతో 100 శాతంపోలింగ్‌లో పాల్గొనాలన్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంతో ప్రచార పర్వం ముగిసిందన్నారు. అనుమతి లేకుండా ప్రచార ప్రకటనలు వేయవద్దని ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్‌కు ఒకరోజు ముందు 29, 30వ తేదీల్లో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించ కూడదన్నారు. వివిధ రాజకీయపక్ష అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకుని ధృవీకరణ పత్రం పొందాలన్నారు. లేని పక్షంలో ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తగుచర్యలు చేపట్టారన్నారు. నియోజకవర్గస్థాయిలో-మహిళ మోడల్ పోలింగ్ కేంద్రం-5, మోడల్ పోలింగ్ కేంద్రం-5, యూత్ మేనేజ్డ్ పోలింగ్ కేంద్రం-1, ప్రత్యేక అవసరాలు గల పోలింగ్ కేంద్రం-1, మొత్తం 12 నమూనా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. 29న ఉదయం పోలింగ్ సిబ్బంది ఈవీఎం యంత్రాలు ఎన్ని కల సామాగ్రి యుక్తముగా సెయింట్ మార్క్ ఇంటర్నే షనల్ పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి ఎన్నికల వాహనాలు సంబంధిత పోలిం గ్ స్టేషన్లకు 269 పోలింగ్ స్టేషన్‌లకు సాయంత్రం 5 గంటలలోగా చేరుకుంటాయన్నారు. 30వ తేదీ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారని ఏవైనా ఫిర్యాదులుంటే సీ - విజిల్ యాప్‌ను ఉపయోగించి ఫిర్యాదు చేయాలన్నారు. వికలాంగులకు చక్రాల కుర్చీలను అన్ని పోలింగ్ కేంద్రాలకు పంపామన్నారు. రాజకీయ పార్టీలు ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలకు వాహనాలు సమకూర్చకూడదన్నారు.

'దోమలో పోలీసుల కావాతు'



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలను పరిరక్షించాలని, ప్రజల రక్షణ కోసమే పోలీస్ వ్యవస్థ ఉందని దోమ ఎస్ఐ రవి గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కేంద్ర, రాష్ట్ర పోలీస్ బలగాలతో పోలీస్‌కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో మెలగాలని కోరారు. చిన్న ఘర్షణలకు పాల్పడిన వారిపై చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఎన్నిక నియమాలను పాటించి, పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర పోలీస్ బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

చివరి రోజు ప్రచారంతో హోరెత్తించిన 'కొప్పుల'





నవతెలంగాణ-పరిగి

కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలో మండల పరిధిలోని రుక్కుంపల్లి, నస్కల్, బర్కత్‌పల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పరిగి పట్టణ కేంద్రంలో బస్టాండ్ నుండి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఇంటి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రచార రథంపై పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి మహేష్ రెడ్డి డాన్స్ చేశారు. మహేష్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ఆచరణకు సాధ్యం కానీ హామీలు తీసుకువచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమ ధ్యేయంగా తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ప్రజాధరణ పొందుతున్నాయన్నారు. నేడు ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యకర్తలు ఈ రెండు రోజు ప్రజల్లో ఉంటూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్‌లో ఆనంద్ గెలుపు ఖాయం



- కాంగ్రెస్ రౌడీలా రాజ్యం పోవాలి
- బీఆర్ఎస్ సంక్షేమ పాలన రావాలి
- ఆనంద్‌కు మాజీ మంత్రి ప్రసాద్ క్షమాపణలు చెప్పాలి
- మండల బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-బంట్వారం

వికారాబాద్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆనంద్ పైన, బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటని వెంటనే మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాములు యాదవ్, రైతుబంధు మండలాధ్యక్షులు ఖాజాపాషా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ అభ్యర్థి ప్రసాద్ కుమార్‌కు ఓటమి తప్పదని తెలిసి ఆనంద్ పై కాంగ్రెస్ నాయకులు దాడికి తెగబడీ రౌడీ యిజం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతుబంధు మండలాధ్యక్షులు ఖాజా పాషా, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్లపూరం శ్రీనివాస్ మాట్లాడుతూ..ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేలుగా మంత్రులు వికారాబాద్ అభివృద్ధి పట్టించుకోలేదన్నారు. ఆనంద్ పాలనలో ఇపుడిపుడే అభివృద్ధి చెందుతుందన్నారు. ఇలాంటి అహంకారపు చర్యలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తిలేదన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రైతు బంధు మండలాధ్యక్షులు ఖాజా పాషా, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్లపురం శ్రీనివాస్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, డైరెక్టర్‌లు సుదర్శన్ రెడ్డి, లక్ష్మయ్య, నాయకులు చంద్ర శేఖర్, అశోక్, సీనియర్ నాయకులు బల్వంత్‌రెడ్డి, చందుసింగ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గెలుపు ఖాయం







- రోహిత్ రెడ్డి గెలుపు ఢిల్లీ దాకా వినిపించాలి
- సినీ హీరో మంచు మనోజ్
- తాండూరులో రోహిత్ రెడ్డి బైక్ ర్యాలీ సక్సెస్

నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఎప్పుడో ఖాయమైందని సినీ హీరో మంచు మనోజ్ అన్నారు. మంగళవారం తాండూరు పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తనదైన రీతిలో దూసుకెళున్నారు. పొద్దున లేచింది మొదలు.. గ్రామాల్లో తిరుగుతూ స్థానికులతో మమేకమవుతూ ప్రచారం నిర్వహించారు. చేసిన అభివృద్ధి, చేయబోయే పనులను వివిరించి ఓట్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా మంగళవారం తాండూరులో భారీ బైక్ ర్యాలీని ప్రారంభించారు. ప్రజలకు అభివాదం చేస్తూ హీరో మంచు మనోజ్‌తో కలిసి ర్యాలీలో ముందుకు సాగారు. ప్రచారానికి చివరిరోజు కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. బీఆర్ఎస్ జెండాలతో తాండూరు గులాబీమయమైంది. విలియ మూన్ చౌరస్తా నుంచి మొదలైన ర్యాలీ ఇందిరా చౌక్, గంజ్, గాంధీచౌక్, భద్రేశ్వరా చౌక్, రైల్వేగేట్, తెలుగు గడ్డ, నిజాంషాహి దర్గా, కర్బాల మైదానం, రైల్వేగేట్, సీతారాంపేట్, గాంధీనగర్, ముర్షద్ దర్గా, వీవీహెచ్ఎస్, శివాజీ చౌక్, ఇందిరా చౌక్, అంబేద్కర్ చౌక్ వరకు జోష్‌గా సాగింది. నగరంలో పురవీధుల మీదుగా జరిగిన బైక్ ర్యాలీ కార్యకర్తల్లో మరింత జోష్ నింపింది. సినీ నటుడు మంచు మనోజ్ మాట్లాడుతూ.. 'మా మిత్రుడు చేస్తున్న మంచి పనులతోనే రోహిత్ రెడ్డికి మద్దతు తెలుపుతున్నారని' అన్నారు. రోహిత్ 'నన్ను ర్యాలీలో పాల్గొనాలని పిలవలేదని మా ఇద్దరి ఫ్రెండ్ షిప్ రప్పించిందని' అన్నారు. భారీ మెజారిటీతో అన్న గెలుపు ఢిల్లీదాక వినిపించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో రాజేంద్రనగర్‌ను నెంబర్‌వన్‌గా మారుస్తా





- ఆశీర్వదించి గెలిపించండి
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్ల జయసింహ
- మంచిరేవులలో ఇంటింటి ప్రచారం
- అడుగడుగునా జననీరాజనం

నవతెలంగాణ-గండిపేట్

ప్రజలు ఆశీర్వదించి ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని నెంబర్‌వన్ తీర్చిదిద్దుతానని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్ల జయసింహ అన్నారు. మంగళవారం గండిపేట మండలంలోని మంచిరేవుల, నార్సింగి గ్రామంలో ఏనుగు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో స్వచ్ఛందంగా మహిళలు, యువకులు, విద్యావంతులు, మేధావులు పెద్దఎత్తున పాల్గొని ఆయనకు మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో బీఎస్పీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సీఎం కావాలన్నది ప్రజల ఆకాంక్ష అన్నారు. అగ్రవర్ణ పెత్తందారి పార్టీలు పేద బడుగు, బలహీన వర్గాల అభివృద్ధిని కోరుకోవడం లేదన్నారు. పదేండ్లలో రాష్ట్రాన్ని దోచుకో దాచుకో అనే విధంగా అస్తవ్యస్త పరిపాలన చేశారన్నారు. విద్య, వైద్యం పేదలకు అందకుండా ఖరీదు అయిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ పేదల పక్షాన సరైన దశ దిశ లేకుండా పరిపాలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అధికార పార్టీ నేతలు భూకబ్జాలకు పాల్పడ్డారన్నారు. శంషాబాద్ మండలంతో అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయని అన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పాతాళానికి తొక్కబడిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితిలను సీఎం కేసీఆర్ కల్పించారని తెలిపారు. నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్యం, వంద పడక ఆస్పత్రి లేదంటే ఆశ్చర్యం కలగక మానదన్నారు. ఇక్కడ పాలకులకు సరైన చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే చేయాల్సిన అభివృద్ధి పనులు కుంటుపడ్డాయన్నారు. ఎమ్మెల్యే అనుచరులు భూకబ్జాలు చేస్తూ అభివృద్ధి పట్టించుకోలేదని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే మొదటి ప్రాధాన్యతగా విద్య, వైద్యం గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రవీణ్ కుమార్ స్ఫూర్తితో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. సమన్యాయం జరగాలంటే బీఎస్పీ అధికారంలోకి రావాలని పార్టీలకతీతంగా ఏనుగు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్యకర్తలు, మహిళలు, నిరుద్యోగ యువత విద్యావంతులు, మేధావులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- రాజేంద్రనగర్‌లో ప్రకాష్‌గౌడ్ గెలుపు నల్లేరు మీద నడకే
- పార్టీ సీనియర్ నాయకుడు మిద్దెల సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-రాజేంద్రనగర్

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వరుసగా మూడోసారి రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి దోహదం చేస్తున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మిద్దెల సురేందర్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్తాపూర్ డివిజన్ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. ఎన్నికల సమయంలో కనిపించే బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మరని అన్నారు. నియోజకవర్గం బీఆర్ఎస్‌కి కంచుకోట అని ఇక్కడ ఇతర పార్టీలకు స్థానం లేదని తేల్చి చెప్పారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాలను ఆకట్టుకుంటుందని తెలిపారు. అన్నపూర్ణ పథకం కింద తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికీ సన్నబియ్యం, కేసీఆర్ బీమా కింద తెలంగాణ రాష్ట్రంలో తెల్ల కార్డు కలిగి ఉన్న ప్రతి పేదవాడికి రూ.5 లక్షల జీవిత బీమా, ఆసరా పింఛన్లు, దివ్యాంగుల పింఛన్లు పెంచుతున్నారని అన్నారు. వంట గ్యాస్ సబ్సిడీ కింద పేద మహిళలకు రూ. 400 లకే సిలిండర్, సౌభాగ్య లక్ష్మి, కింద ప్రతీ మహిళకు నెలకు రూ.3వేలు జీవన భృతి ఇస్తామన్నారు. మైనార్టీ సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తారన్నారు. ఈ పథకా లన్నీ



పూర్తిస్థాయిలో అమలు కావాలంటే బీఆర్ఎస్‌ని గెలిపించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ ప్రచారంలో మిద్దెల సురేష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డి, శివారెడ్డి, కామసాని మహేందర్‌రెడ్డి, కావలి శేఖర్,సేగురి అర్జున్‌రెడ్డి, పీయం రెడ్డి, సతీష్ గుప్త, కావాలి శ్రీను, స్టార్ మల్లేష్, శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- దాడులకు పాల్పడినా ఉపేక్షించేది లేదు
- విధులకు 2,500 మంది పోలీసు
- జిల్లాకు 6 కంపెనీల కేంద్ర పారా మిలటరీ దళాలు
- రూ.4.18 కోట్ల నగదు, 5వేల లీటర్ల మద్యం సీజ్.. 2500 మంది బైండోవర్
- వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేందుకు అందరూ సహకరించాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. ఈనెల 30న పోలింగ్ జరగానున్నందున జిల్లాలో చేపడుతున్న బందోబస్తు ఏర్పాట్లు, తీసుకుంటున్న భద్రతా చర్యల గురించి ఆయన మాట్లాడారు.
జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ జరిగేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని కోరారు. అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేసినా, దాడులకు పాల్పడే యత్నించినా, ఇతర మార్గాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రయత్నించినా ఊరుకోబో మన్నారు.

బందోబస్తు విధులకు 2500 మంది పోలీసు, భద్రతా సిబ్బంది

జిల్లాలో పోలింగ్ సందర్భంగా మొత్తం 2500 మంది పోలీసు, భద్రతా సిబ్బంది సేవలను వినియోగించుకుంటున్నాం. 6 కంపెనీల కేంద్ర పారా మిలటరీ బలగాలు, ఒక టీఎసఎసపీ బటాలియన్ కంపెనీ, కర్నాటకకు చెందిన 850 మంది, డీజీపీ కార్యాలయం నుంచి 100 మందిని జిల్లాలో బందోబస్తు విధులకు కేటాయించారు. వీరే కాకుండా జిల్లాలో పనిచేస్తున్న వెయ్యిమంది పోలీసు సిబ్బంది సేవలను వినియోగించుకుంటున్నాం. కొడంగల్, తాండూరు నియోజక వర్గాల్లో బందోబస్తు పర్యవేక్షించేందుకు ఇద్దరు అదనపు ఎస్పీలను నియమించాం. ఒక్కో నియోజకవర్గ బాధ్యతలను ఒక్కో అదనపు ఎస్పీకి అప్పగించాం. వీరితో పాటు 8 మంది డీఎస్పీలు, 20 మంది ఇన్‌స్పెక్టర్లు, 50 మంది ఎస్ఐలు బందోబస్తు విధుల్లో పాల్గొంటారు. చాలా వరకు అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఉన్నాయి. పోలింగ్ కేంద్రాల బయట పరిస్థితిని తెలుసుకునేందుకు ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నాం.



పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 19 స్ట్రైకింగ్ ఫోర్స్, 19క్విక్ రియాక్షన్ (క్యూఆర్టీ), బందాలు, 6స్పెషల్ స్ట్రైకింగ్ దళాలు, 84 రూట్ మొబైల్ బృందాలను ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. ఈ దళాలకు ప్రత్యేక వాహనంతో పాటు వీహెచ్ఎఫ్, మ్యాన్‌ప్యాక్ సెట్లు అందుబాటులో ఉంటాయన్నారు.

నగదు, మద్యం పంపిణీ కాకుండా నిఘా

'ఎన్నికల ప్రచారం ముగిసిన తరువాత ఓటర్లను ప్రభావితం చేసేందుకు నగదు, మద్యం పంపిణీ చేయకుండా నిఘా మరింత పెంచుతాం. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తరువాత జిల్లాలో ఇప్పటి వరకు రూ.4.18 కోట్ల నగదు, 4 వేల లీటర్ల మద్యం, 24 కిలోల గంజాయి, 45 తులాల బంగారం సీజ్ చేశాం. ఇప్పటి వరకు 2500 మందిని బైండోవర్ చేశాం. లైసెన్స్ తుపాకులన్నీ స్వాధీనం చేసుకున్నాం. 79 నాన్ బెయిలబుల్ వారెంట్లు అమలు చేశాం. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన సంఘటనలపై ఇప్పటి వరకు 8 కేసులు నమోదు చేసి ఎఫ్ఐఆర్ జారీచేశాం. 28వ తేదీ, సాయంత్రం 5 గంటల నుంచి 30వ తేదీ పోలింగ్ ముగిసే 5 గంటల వరకు జిల్లాలో 144 అమల్లో ఉంటుంది.' అని వివరించారు.

ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలి

జిల్లా ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని ఎస్పీ సూచించారు. హలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమకు నచ్చిన నాయకుడికి స్వేచ్ఛగా ఓటు వేయాలి. ప్రతి ఓటరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. జిల్లాలో ఎక్కువ శాతం పోలింగ్ జరిగేలా తమ వంతు చొరవ తీసుకోవాలని అన్నారు.



మూడోసారి 'కారు' ప్రభంజనంతో అధికారం ఖాయం

- మున్సిపల్ చైర్‌పర్సన్ కే. సుష్మ మహేందర్ రెడ్డి
- చారినగర్‌లో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-శంషాబాద్

ముచ్చటగా మూడోసారి తెలంగాణలో కారు ప్రభంజనం సృష్టిస్తుందని శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కే సుష్మా మహేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పి.సునీతదయానంద్ ఆధ్వర్యంలో చారినగర్‌లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి టీ. ప్రకాష్ గౌడ్‌ను మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి మద్దతుగా గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలోని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయం నుంచి గచ్చిబౌలి డివిజన్ అంతటా భారీ జన సమూహంతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గణేష్‌ముదిరాజ్, వార్డ్ మెంబర్లు, ఏరియా మెంబర్లు, బూత్ ఇన్‌చార్జిలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మూడవ విడత రాండమైజేషన్ పూర్తి



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

జిల్లాలో శాసనసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పీఓలు, ఏపీఓలు, ఓపీఓలతోపాటు మైక్రో అబ్జర్వర్ల మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికల పరిశీలకులు ఆకాష్, సుధాకర్ జైలాక్సోల సమక్షంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ కేంద్రాలను



కేటాయించారు. అనంతరం మేరీనాట్ పాఠశాల ఆవరణలో చేపట్టిన ఎన్నికల సామాగ్రి పంపిణీ ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గాల రిట ర్నింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్ల నోడల్ అధికారి రాంబాబు, ఈడీఎం మహమూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

పేదల బతుకులకు భరోసా బీఆర్ఎస్



- ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- ఇబ్రహీంపట్నంలో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

పేదల బతుకులకు భరోసానిచ్చే బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల కాలంలో శేరిగూడను రూ.34 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని వివరించారు. పేద విద్యార్థుల ఉన్నత చదువులు చదివించేందుకు ఉద్దేశించిన ప్రభుత్వ పాఠశాలను సకల హంగులతో నిర్మించామని చెప్పారు. తీవ్ర కరువు కాటకాలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇబ్రహీంపట్నం చెరువు నింపడానికి కబ్జాకు గురైన కాలువలను శుద్ధి చేయించడం జరిగిందన్నారు. ఫలితంగా విస్తారంగా కూర్చున్న వర్షాల కారణంగా ఇబ్రహీంపట్నం చెరువులోకి సమృద్ధిగా నీరు చేరిందని నేడు వ్యవసాయ రంగం కూడా అభివృద్ధి దిశలో నడుస్తోందన్నారు. మరోవైపు చెరువుపై ఆధారపడి జీవిస్తున్న ముదిరాజులు, గంగ పుత్రులు మరింత ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు రూ.2కోట్ల వ్యాయామంతో ఫిష్ మార్కెట్, స్టోరేజీ కేంద్రాన్ని నిర్మించనున్నమని గుర్తు చేశారు. ఇటీవలే మత్స్య కార్మిక శాఖ మంత్రి చేతుల మీదుగా పనులు ప్రారంభించుకున్నామని చెప్పారు. ఆ వర్గాలకు చేయాల్సిన అభివృద్ధి చాలా ఉందన్నారు. అంతేకాకుండా బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్ కలెక్షన్ అందజేసి మహిళలకు భరోసా ఇవ్వనున్నట్లు చెప్పారు. సౌభాగ్య లక్ష్మి కింద ప్రతి మహిళకు నెలకు రూ.3వేల ఆర్థిక సాయం చేయనున్నామని చెప్పారు. ప్రతి కుటుంబానికి రూ.5లక్షల జీవిత బీమా కల్పిస్తామని చెప్పారు. ఈ ప్రాంతంలో డ్వాక్రా మహిళల కోసం నూతన భవన నిర్మాణం చేయిస్తామన్నారు. గతంలో 200 రూపాయలను పింఛన్లను నేడు రూ.2వేలకు పెంచి ఇస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని, మరోసారి అధికారంలోకి వస్తే ఆ పింఛన్లు రూ.5వేల నుంచి రూ.6000 వరకు పెంచి ఇవ్వనున్నట్టు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పేదల బతుకులకు భరోసానిచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. కేసీఆర్



నాయకత్వంలోనే అన్ని వర్గాలకు సమూచిత స్థానం కల్పిస్తూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్నామని చెప్పారు. కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, ప్రథమ చైర్మన్ భరత్‌కుమార్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు అల్వాల వెంకటరెడ్డి, కౌన్సిలర్లు విశాల, విజయలక్ష్మి పార్టీ నాయకులు అంజిరెడ్డి, శంకర్ తదితరులు ఉన్నారు.



ప్రజాసేవకే నా జీవితం అంకితం

- ప్రజల ఆశీర్వాదంతో నాలుగోసారి గెలుపు ఖాయం : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నవతెలంగాణ-రాజేంద్రనగర్



బడుగు బలహీన వర్గాలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని ప్రజా సేవకే నా జీవితం అంకితం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలోని ప్రేమావతి పెట్, భవాని కాలనీ, వెంకటేశ్వర కాలనీ, కాటేదాన్, గణేష్ నగర్, బాబుల్ రెడ్డి నగర్, బృందావన్ కాలనీ, మైలార్దేవ్పల్లి, పల్లె చెరువు, ఆప్కో కాలనీ, పద్మశాలి పురం, మధుబన్ కాలనీ, లక్ష్మీగూడా, ఎమ్మెల్యే విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేకు స్థానిక మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో గతంలో కంపెనీ యజమానులు కార్మికుల చేత వెట్టి చాకిరి చేయించుకునే వారని నేను గెలిచిన తర్వాత 8 గంటల పని దినం చేశానని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా కంపెనీలో కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా ముందు ఉండి పరిష్కరించానన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత డివిజన్లోని ప్రధాన సమస్యలను పరిష్కరించానని ఆయన అన్నారు. దశాబ్దా కాలంగా పెండింగ్‌లో ఉన్న కాటేదాన్ మినీ స్టేడియాన్ని ప్రత్యేక నిధులు మంజూరు చేయించి పూర్తి చేశానని ఆయన అన్నారు. ప్రజలు పనిచేసే ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టాలని ఆయన అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అందుకే ప్రజలు వరుసగా మూడుసార్లు నన్ను గెలిపించారని నాలుగో సారి కూడా భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆయన అన్నారు. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పేద ప్రజలకు చేసింది శూన్యమని ఆయన అన్నారు. రాష్ట్ర ఏర్పడిన తర్వాత కరెంటు సమస్యలను పూర్తిగా పరిష్కరించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ సారి ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం కేసీఆర్ మహిళలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అనేక పథకాలను ప్రవేశ పెడుతున్నారని ఆయన అన్నారు. ఈ ప్రచారంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, వెంకటేష్, కాశీ గారి యాదగిరి, మసన వెంకటేష్, గుమ్మడి కుమార్, జయ ప్రకాష్, సోమ శ్రీనివాస్ గుప్తా, అర్థం లక్ష్మయ్య గుప్తా, తోకల సుధాకర్ రెడ్డి, రాము గౌడ్, రాము యాదవ్, ఎడ్ల కాడి సూర్యం, బాస శ్రీనివాస్ పాల్గొన్నారు.







ఫూలే స్ఫూర్తితో మనువాద బీజేపీని ఓడించండి

- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, స్కైలాబ్‌బాబు
- పూలే దంపతులే మార్గ దర్శకులు
- కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూలే 133వ వర్ధంతి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

170 ఏండ్ల క్రితమే మనుషులందరూ సమానమేనని ప్రశ్నించడంతో పాటు ఆ రోజుల్లోనే శ్రామికజన సంక్షేమానికి జీవితాంతం కృషి చేసిన జోతిభాపూలే స్ఫూర్తితో నేటి మనువాద బీజేపీ, దాని మిత్రులను ఈ ఎన్నికల్లో ఓడించాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ టి.స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు. మంగళవారం ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక భవన్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో జోతిభా పూలే 133వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని అంశాల్లోనూ కాలానికంటే ఎంతో ముందు చూపుతో ఆలోచించగలిగిన సామాజిక విప్లవ కారుడు జ్యోతిబాపూలే నేటి తరానికి స్ఫూర్తి ప్రదాతన్నారు. రాజ్యాంగం రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలు, సామాజిక న్యాయానికి సమాధి చేస్తున్న బీజేపీని ఓడించడం ద్వారా పూలే ఆశయాలను కొనసాగించాలన్నారు. 1873లో సత్యశోధక్ సమాజ్ స్థాపించడం ద్వారా అనేక పాఠశాలలు నెలకొల్పి శూద్రులు, అస్పృశ్యులకు చదువు నేర్పిన గొప్ప కుటుంబమని కొనియాడారు. నాడు అందరికీ చదువు కావాలని వారు తుది శ్వాస వరకు కృషి చేస్తే నేడు కేంద్ర, రాష్ట్ర పాలకులు కాసులున్న కొందరికే ఉన్నత విద్యను కట్టబెడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ బలపడేందుకు రకరకాల కుట్రలు, కుతంత్రాలు చేస్తుందని విమర్శించారు. సామాజికన్యాయ ద్రోహిగా ఉన్న బీజేపీని ఓడించాలన్నారు. బలహీన వర్గాలకు బీజేపీ ప్రధాన శత్రువన్నారు. బీసీ ముఖ్యమంత్రి పేరిట నాటకమాడుతుందని విమర్శించారు. వాస్తవంగా బీసీ ప్రధానమంత్రిగా ఉన్నప్పటికీ కులగణన ఎందుకు సిద్ధపడలేదని విమర్శించారు. బీజేపీలో బీసీ రాష్ట్ర అధ్యక్షుడిని తొలగించిన వారు బీసీ ముఖ్యమంత్రిని ఎలా చేస్తారని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బీసీలకు ఎంత బడ్జెట్ కేటాయించారో చెప్పాలన్నారు. సామాజిక న్యాయం కోసం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు రాజ్యాంగ రక్షణకు బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. వామపక్ష, లౌకిక, సామాజిక, ప్రజాతంత్ర పోరాట శక్తులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బోడ సామేల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జీఎంపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్, ప్రముఖ న్యాయవాది అరుణ్ కుమార్, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల వీరేశం, వ్యకాస జిల్లా నాయకులు సీహెచ్ జంగయ్య, శ్రామిక కహిళ జిల్లా నాయకులు జి. కవిత, కేవీపీఎస్ నాయకులు తింక యాదగిరి, కాకి రమేష్, మత్స్యకార్మిక సంఘం నాయకులు శంకర్, స్వప్న, ఎల్లేష్, గణేష్, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతుల ఏర్పాటుకు చర్యలు

నోడల్ అధికారి శరత్ చంద్ర

నవతెలంగాణ-గండిపేట్



ఎలక్షన్ నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండ మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని ఎన్నికల నోడల్ అధికారి బి. శరత్‌చంద్ర ఆదేశించారు. మంగళవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్పొరేషన్, ఎన్నికల అధికారులతో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఏర్పాటు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ యాదయ్య, ఎఇ రాజుకుమార్, శానిటేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించగలిగిన వారికే ఓట్లేయండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



ఈ నెల 30న జరుగనున్న తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభ్యర్థిగా పగడాల యాదయ్య బరిలో ఉన్నారని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్ పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల పక్షాన కష్టజీవుల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యకు ఓట్లేసి ఆదరించాలని కోరారు. మిగిలిన 7నియోజకవర్గాల్లో కొన్ని చోట్ల బీజేపీ ముందుకు వచ్చే అవకాశం ఉన్నచోట్ల, త్రిముఖ పోటీలు జరిగే చోట్ల బీజేపీనీ ఓడించే అభ్యర్థులకు ఓట్లేసి బీజేపీని నిలువరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఓటర్లను కోరుతుందన్నారు. బీఆర్ఎస్ అఇయనా, కాంగ్రెస్ అయినా ప్రజావ్యతిరేక విధానాలే అవలంభిస్తాయని, అయినా బీజేపీని ఓడించగలిగే స్థితిలో ఎవ్వరున్న వారికే మద్దతువ్వాల్సిందిగా కోరుతున్నామన్నారు.

నియోజకవర్గాలకు ఈవీఎంలు

ఎన్నికల విధుల్లో 15,212 మంది సిబ్బంది



- ఎనిమిది నియోజకవర్గాలు
- 3,453 పోలింగ్ కేంద్రాలు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

మరో 24 గంటల్లో ఓటింగ్ ప్రక్రియ మొదలు కానుంది. జిల్లా ఎన్నికల అధికారులు ఓటింగ్ కోసం సర్వం సిద్ధం చేశారు. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా పోలింగ్ బూత్‌లను ఎంపిక చేసి, సిబ్బందిని కూడా నియమించారు. జిల్లా వ్యాప్తంగా ఎనిమిది నియోజకవర్గాల పరిధిలో 3453 పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేశారు. మొత్తం 35,23,219 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా మొత్తం 15,212 మంది విధులు నిర్వర్తించనున్నారు. ఇబ్రహీపట్నం, మహేశ్వరం నియోజకవర్గం పోలింగ్ సిబ్బందికి మంగల్‌పల్లి సమీపంలోని సీవీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో వీవీప్యాడ్‌లు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు అందజేయనున్నారు. అదేవిధంగా ఎల్బీనగర్ పోలింగ్ కేంద్రాలకు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో అందజేయనున్నారు. చేవెళ్ల పోలింగ్ కేంద్రాలకు ఫరా ఇంజనీరింగ్ కాలేజీ నుంచి డిస్ట్రిబ్యూషన్ చేయనున్నారు. శేర్‌లింగంపల్లి పోలింగ్ సిబ్బందికి గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం నుంచి, షాద్‌నగర్ ఇండోర్ స్టేడియం నుంచి షాద్‌నగర్ పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను సరఫరా చేయనున్నారు. సీబీఎండీ కాలేజీ నుంచి కల్వకుర్తి పోలింగ్ బూత్‌లకు ఈవీఎంలను అందజేయనున్నారు. ఓటింగ్ తర్వాత ఆయా ఈవీఎంలను అదే ప్రాంతంలో ఎంపిక చేసిన కౌటింగ్ కేంద్రాలకు తరలించనున్నారు. ఇందుకోసం జిల్లా ఎన్నికల సంఘం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.

అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ భారతి హెూళికేరీ

ఈ ఎన్నికల నేపథ్యంలో ఎఫ్ఎస్‌టీ, ఎస్-ఎస్‌టీ, ఎంసీసీ, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కళ్యాణ మండపాలు, హెూటళ్లు, లాడ్జింగ్లు తనిఖీ చేయాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హెూలికేరీ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో మకాం వేసిన బయటి వ్యక్తులు వెంటనే ఆయా కేంద్రాలను వదిలి వెళ్లాల్సిందిగా కోరారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్ పి యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతేకాదు సాయంత్రం ఐదు గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో మద్యం షాపులను మూసివేయించి, డ్రైడేగా ప్రకటించడం జరిగిందన్నారు.

ఎన్నికల ఏర్పాట్లు ఇలా	
మొత్తం నియోజకవర్గాలు : 08	
పోలింగ్ బూతులు : 3453	
మొత్తం ఓటర్లు : 35,23,219	
పురుషులు : 18,22,366	
మహిళలు : 16,99,600	
థర్డ్ జెండర్స్ : 454	ఎన్ఆర్ఐలు : 207
సర్వీసు ఓటర్లు 592	
పోలింగ్ సిబ్బంది : 15,212	
వీవీ ప్యాడ్స్ : 5,389	
కంట్రోల్ యూనిట్లు : 5,483	
బ్యాలెట్ యూనిట్లు : 6,961	

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 521

రాజేంద్రనగర్‌లో 119, మహేశ్వరంలో 83, శేర్ లింగంపల్లిలో 37, చేవెళ్లలో 58, కల్వకుర్తిలో 66, షాద్‌నగర్‌లో 48

గడీల పాలనకు గండి కొడుదాం

- కేశంపేట మండల ప్రజల రుణం తీర్చుకుంటాం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్
- కాంగ్రెసోళ్లపై అబాండాలు వేయడం కేసీఆర్‌కు కొత్తమీ కాదు
- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-కేశంపేట

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అయితే కుటుంబ పాలన కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధిని కుంటు పట్టిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గడీల పాలనకు గండి కొడుదామని షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం కేశంపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు గూడ వీరేశం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమానికి వీర్లపల్లి శంకర్ తోపాటు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, కేశంపేట జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డిలు హాజరయ్యారు. నిర్వహించిన రోడ్ షోలో వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఇంకెన్నాళ్లు ఈ కుటుంబ పాలన ఓటు అనే ఆయుధంతో ప్రజలే బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్తారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూంలు, ఇంటికొక ఉద్యోగం ఇస్తామన్నా ముఖ్యమంత్రి హామీ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదోడి సొంతింటి కల నెరవేరిందని తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని, కేశంపేట మండల ప్రజల రుణం తీర్చుకుంటానని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మోసం, దగా చేయడం బీఆర్ఎస్ పార్టీ నైజమని ఈఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పుదామని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీపై అబాండాలు మోపడం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కొత్తేమీ కాదని, అందుకే ఆపార్టీపై ప్రజలు విరక్తి చెంది మార్పు కోరుకుంటున్నారని వివరించారు. బీఆర్ఎస్ పాలనలో గల్లీకొక బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి తాగుబోతు రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ఎద్దేవ చేశారు. చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సోనియమ్మ ఇచ్చిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అసమర్దుల చేతులో పెట్టామని, అందుకే రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని విమర్శించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి వీర్లపల్లి శంకరన్నను గెలిపించుకుందాం షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధిని సాధించుకుందామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సురేష్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,రవిందర్ గౌడ్,పల్లె ఆనంద్ కుమార్, జగదీశ్వర్,ఇబ్రహీం,భూపాల్ రెడ్డి, పర్వతాలు, సుమన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహేష్, రమేష్, శ్రావణ్ కుమార్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, పవన్‌రెడ్డి, పాపిరెడ్డి, శేఖర్ రెడ్డి, దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నర్సింలు, శ్రీశైలం, రాములు, భీమయ్య, పాండు, నాగరజు, శ్రీధర్ గౌడ్, రమణారెడ్డి,రాంరెడ్డి, నర్సింలుగౌడ్ ఐలయ్యలతోపాటు తదితరులు పాల్గొన్నారు.





6 గ్యారంటీల హామీకి.. బాండ్ పేపర్ రాసిస్తున్న

- చేసిన హామీలను నెరవేరుస్తాం
- రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది
- ఇబ్రహీంపట్నంలో గెలిచి తీరుతాం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల హామీని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని, అందుకు బాండ్ పేపర్ రాసిస్తున్నట్లు కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నంలోనూ తను గెలుస్తున్నానని చెప్పారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై స్పష్టమైన హామీ ఇచ్చిందన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మేనిఫెస్టోలో పెట్టిన ఉచిత విద్యుత్తు, రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని చెప్పారు. వాగ్దానాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. కానీ గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ హామీ నేటికీ పూర్తి కాలేదని విమర్శించారు. ఈ ప్రాంతానికి దళిత ఎమ్మెల్యే ఉన్న సమయంలోనే కృష్ణా తాగునీటి సాధించి పెట్టారని గుర్తు చేశారు. కానీ రిజర్వేషన్ ఉండడం కారణంగానే నియోజకవర్గ అభివృద్ధి చెందలేదన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. ఈ ప్రాంతానికి సాగునీటి తీసుకువస్తానని చెప్పి నేటికీ ఎందుకు హామీ నెరవేర్చలేదని ప్రశ్నించారు. పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు, రేషన్ కార్డులు ఒకరికి కూడా పంపిణీ చేసిన పాపాన పోలేదని విమర్శించారు. అదే విధంగా మరోసారి గెలిపిస్తే ఈ హామీలను నెరవేరుస్తామని ప్రకటించడం హస్యస్పదంగా ఉందన్నారు. 15 సంవత్సరాలు చేయలేని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అందించిన పింఛన్లకు డబ్బులు పెంచి ఇస్తున్నారని, ఈ మధ్య కాలంలో ఒక్క నూతన పింఛన్ కూడా ఎందుకు మంజూరు చేయించలేకపోయారని ప్రశ్నించారు. దళిత బంధు పేరుతో కమిషన్ దండుకున్నారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలతో పాటు నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తామని చెప్పారు. 119 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోపై అభ్యర్థులు బాండ్ పేపర్ రాస్తూ సంతకాలు చేసి ప్రజలకు ప్రమాణ పూర్వకంగా ప్రకటిస్తున్నామని చెప్పారు. ఆ పథకాలను అమలు చేస్తామని కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సంతకాలు చేశారని గుర్తు చేశారు. రూ.2లక్షల రుణమాఫీ, గృహ వినియోదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందజేస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్రవంతి, సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, గురునాథరెడ్డి, కప్పరి లక్ష్మయ్య, కౌన్సిలర్లు ఇందిరాల రమేష్. నాయకులు బాలరాజు, జగదీష్, నందు, శంకర్ గౌడ్, గౌస్‌పాషా, కొంకాని విజయ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మొద్దు..ఆగం కావద్దు







- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్

నవతెలంగాణ-కేశంపేట

కాంగ్రెస్ పార్టీ 50ఏండ్ల పాలనలో తెలంగాణ ప్రాంత అభివృద్ధిని పూర్తిగా విస్మరించిదని షాద్ నగర్ సిట్టింగ్ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అభ్యర్థి వై అంజయ్య యాదవ్ విమర్శించారు. మంగళవారం కేశంపేట మండలంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతుల కన్నీటి కష్టాలు చెప్పతీర నివన్నారు. పేద ప్రజలు తమ కూతురు వివాహం చేయాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ఎరువుల కోసం రాత్రి పగలు పడిగాపులు కాసేవారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ బీజేపీల మోసపూరిత హామీలకు ప్రజలు మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న ఆరెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే మళ్లీ మోసపోతామన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టాలన్న బిజెపి పార్టీ మనకు అవసరమా అని ప్రజలను అడిగారు. చీరలంటూ, పట్టగొలుసులు అంటూ ఆయా పార్టీల నాయకులు ప్రజలను మభ్యపెట్టెందుకు ఎన్నో విధాలుగా ప్రయత్నిస్తున్నారని వారి నమ్మి మోసపోతే బంగారు భవిష్యత్తుకు బ్రేకులు పడటం ఖాయమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి తనను మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భీష్వ కిష్టయ్య వంకాయల నారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, విశ్వనాథం, నారాయణరెడ్డి, జగదీశ్వర్ గౌడ్, ఒగ్గు శంకరయ్య, లక్ష్మీనారాయణ గౌడ్, పల్లె నర్సింగ్ రావు, రమేష్ గౌడ్, చంద్రశేఖర్, శ్రీనివాస్, వాసు, కోటీశ్వర్, రాఘవేందర్, ప్రేమ్ కుమార్ గౌడ్, దేవుజా నాయక్, షబ్బీర్, కృష్ణయ్య, రామలింగం, మల్లయ్య, యాదయ్య, వీరస్వామి, వెంకటయ్య, సత్యనారాయణ, సుధాకర్,లీల్యా నాయక్ కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి మోసపోతే గోసపడ్తారు



- కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

కల్లబొల్లి మాటలకు మోసపోతే గోస పడాల్సి వస్తుందని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగింపు రోజు సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఆయన సతీమణి మాధవిరెడ్డి వేరు వేరుగా మంగళవారం నియోజకవర్గంలోని ఆమనగల్, కడ్తాల్, వెల్దండ తదితర మండలాల్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదరించి ఆశీర్వదిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని వారు హామీ ఇచ్చారు. ముఖ్యంగా నియోజకవర్గంలో విద్య వైద్యం ఉపాధి రంగాల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అవసరమైన పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల ఏర్పాటుతో పాటు వాటికి అవసరమైన అధునాతన భవనాలను నిర్మిస్తామన్నారు. అదే విధంగా గిరిజన తాండాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తామని చెప్పుకొచ్చారు. గ్రామస్థాయిలో వైద్య సేవలు అందించడంతో పాటు ప్రతి మండల కేంద్రంలో అధునాతన వైద్యశాలలు ఏర్పాటు చేసి ఆక్కడి అవసరాలకు అనుగుణంగా వైద్య బృందాన్ని నియమిస్తామని అన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలైన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూత తదితర పథకాలతో అన్ని వర్గాల ప్రజలు లబ్ది పొందుతారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ఏటా నిర్వహించే నోటిఫికేషన్ వివరాల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తామని అన్నారు. ఈ నెల 30 న జరుగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను వేడుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ముగిసిన ప్రచారం



మంచిరేవుల గ్రామంలో ప్రచారం చేస్తున్న కమలపల్లి విష్ణువర్థన్‌రెడ్డి, మేకల ప్రవీన్‌యాదవ్



బండ్లగూడలో చివరి రోజున బైక్ ర్యాలీలో పాల్గొన్న మేయర్, అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్

నవతెలంగాణ-గండిపేట్

నెల రోజులు నుంచి జోరుగా నిర్వహించిన ప్రచారం ముగిసింది. మంగళవారం ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, స్వతంత్ర్య పార్టీలు గ్రామాల్లో ప్రచారం పెద్ద ఎత్తున్న చేసి సాయంత్రం ముగించారు. ఉదయం వార్డులో ఇఎం మిషన్లతో ఓటర్లకు అవగహన కల్పించారు. ఖానాపూర్‌ల్లో గండిపేట్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా బూత్ స్థాయిల్లో, గౌలిదొడ్డి వివేకనందనగర్ కాలనీ చైర్‌పర్సన్ దార్గుపల్లి రేఖాయాదగిరి, మాజీ ఎంపీటీసీ గొల్ల నాగేష్‌యాదవ్, కోకాపేట్‌ల్లో ఐద వార్డుల్లో గంగిడి శివారు, ఉపాధ్యక్షులు రామేశ్వరం విశ్వనాథ్, కోకాపేట్ 3వ వార్డుల్లో హరిశంకర్, మంచిరేవుల గ్రామంలో వైస్ చైర్మెన్లు మేకల ప్రవీన్‌యాదవ్, కమలపల్లి విష్ణువర్థన్‌రెడ్డి, నార్సింగిలో వైస్ చైర్మెన్ గొర్ల వెంకటేష్ యాదవ్, ఖానాపూర్‌లో సహాకార సంఘం వైస్ చైర్మెన్ తొల్కట్ట కృష్ణ నాయకులతో కలిసి, కోకాపేట్ నాలుగో వార్డుల్లో చంద్రశేఖర్‌రెడ్డి, బండ్లగూడల్లో మేయర్ మహేందర్‌గౌడ్, కిస్మత్‌పూర్‌లో గోకరి సురేష్ గౌడ్, హైదర్షాకోట్‌లో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు షాపూరం శీనాథ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తలారి చంద్రశేఖర్, నాయకులు హరిశంకర్, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మల్లేష్‌యాదవ్, గణేష్‌రెడ్డి, బ్యాగరి విష్ణువర్థన్, పర్వేద రాజు, వేణుగోపాల్‌రెడ్డి, దార వేంకటేష్‌యాదవ్, డైరెక్టర్ మహేష్‌రెడ్డి, సాయిరాం, క్రాంతికుమార్, మముద్ ఆలీ, రాజేష్, విశ్వనాథ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఖానాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



చివరి రోజున ప్రచారం చేస్తున్న చైర్‌పర్సన్ పాల్గొన్న నాగేష్‌యాదవ్



కోకాపేట్‌లో ప్రచారంలో నర్సింహా



వట్టినాగులపల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నార్సింగిలో వైస్ చైర్మెన్ వెంకటేష్‌యాదవ్



కోకాపేట్ ఐదవ వార్డులో గంగిడి శివారు ప్రచారం పాల్గొన్న రామేశ్వరం విశ్వనాథ్



మంచిరేవుల గ్రామంలో రామేశ్వరం నర్సింహా



7వ వార్డుల్లో కౌన్సిలర్‌తో కలిసి నాయకుల ప్రచారం



కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న కౌన్సిలర్ శివారెడ్డి



ఈవీఎం మిషన్లపై ఓటరుకు అవగహన కల్పిస్తున్న తొల్కట్ట కృష్ణ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం





- **టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి**
- **ఆమనగల్ లో భారీ బైక్ ర్యాలీ**

నవతెలంగాణ-ఆమనగల్

రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతు మంగళవారం ఆమనగల్ కడ్తాల్ మండలాల్లోని మేడిగడ్డ, శంకర్ కొండ, కడ్తాల్ గానుగుమర్ల తాండా, మైసిగండి, గడ్డమీది తాండా, పెద్దవేములోని బావి తదితర గ్రామాల్లో వారు వేరు వేరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని పాలమూరు ముద్దు బిడ్డ రేవంత్ రెడ్డి తెలంగాణకు సీఎం కాబోతున్నారని అన్నారు. అడిగిన వారికి కాదనకుండా అన్ని విధాలుగా ఆదుకొని కల్వకుర్తి నియోజకవర్గం ప్రజల మనసు గెలుచుకున్న కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలుగా మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెడ్తున్న బీఆర్ఎస్ మాటలను ప్రజలు



విశ్వసించే పరిస్థితిలో లేరని వారు చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను తూచ తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. అదేవిధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేస్తామని వారు పేర్కొన్నారు. హస్తం గుర్తుపై ఓటేసి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను వేడుకున్నారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆమనగల్‌లో కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమనగల్ పట్టణంలోని ప్రధాన విధులతో పాటు, శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రం కేశవులు, వస్పుల జంగయ్య, కృష్ణ నాయక్, వస్పుల మానయ్య, కాలే మల్లయ్య, ఖాదర్ ఖాద్రీ, వస్పుల శ్రీశైలం, అలీం, ఖాదర్, రహీం, నాసర్, కరీం, వస్పుల శ్రీకాంత్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారానికితెర...! ప్రలోభాలకు ఎరా ...!







- మూగబోయిన ప్రచార రథాలు
- జోరుగా మద్యం, నగదు పంపిణీ
- కులాలవారీగా మందు, విందు భోజనాలు
- ఓటర్లను ఆకర్షించేందుకు తాయిలాలు

నవతెలంగాణ-పరిగి

ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ముమ్మర ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఇక్కడ చూసిన ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారం చేస్తూ ప్రజల్లో దూసుకుపోయారు. ఒక్క ఛాన్స్ అంటూ ఓటర్ దేవుళ్లను అభ్యర్థించారు. అంతేకాకుండా గ్రామాల్లో ఆయా పార్టీల నాయకులు ప్రచారం నిర్వహిస్తూ హోరెత్తించారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి తెరపడింది. 25 రోజులుగా గ్రామ గ్రామాలు తిరుగుతూ ప్రచారంతో హోరెత్తించిన ప్రచార రథాల గొంతులు మూగబోయాయి. ప్రచారానికి తెర పడడంతో ప్రలోభాల పర్వం మొదలైంది.

ప్రలోభాల పర్వం....

అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ముగియడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రలోభాలకు తెరతీశారు. ఎన్నికలకు ఒక్కరోజే గడువు ఉండడంతో ఓటర్ మహాశయులను ప్రసన్నం చేసేందుకు మద్యం, డబ్బుతో ముంచేస్తున్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు గెలిచినందుకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టేందుకు వెనకాడడం లేదని ప్రచారం కొనసాగుతుంది. తాము ఎలాగైనా గెలవాలని అభ్యర్థులు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ప్రతిపక్షంలో ఉన్న నాయకులను సైతం భారీగా డబ్బులు, పదవులను ఎరగా చూపి రాత్రికి రాత్రే తమవైపు మలుచుకుంటున్నారు. రెండు రోజుల నుండి గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది. అభ్యర్థులు ఓటుకు 1,000నుండి 1,500 వరకు పంపిణీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అంతేకాకుండా యువతకు క్రికెట్ కిట్లు, టూర్లు వంటి తాళాలు ప్రకటిస్తున్నారు. దీనితో పరిగి రాజకీయాలు వేడెక్కాయి.

ఏరియా, కులాల వారీగా తాయిలాలు


నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో అధిక ఓటర్లు ఉన్న ఏరియాలను గుర్తించి వారు కోరుకునేది ఇచ్చేందుకు సిద్ధపడుతున్నారు. అంతేకాకుండా కులాల వారిగా వారితో సమావేశం నిర్వహించి కుల సంఘాల భవన నిర్మాణానికి స్థలాలు, స్థలాలు ఉన్న వాటికి భవన నిర్మాణానికి లక్షల్లో డబ్బులు మూట చెపుతున్నారు. మరికొందరికి వంట సామాగ్రి ఇస్తామని హామీలు ఇప్పిస్తున్నారు. పెద్ద ఎత్తున విందులు ఏర్పాటు చేసి, మద్యం పంపిణీ చేసి వారిని ఆకట్టుకుంటున్నారు. ప్రజలు సైతం ప్రధాన రాజకీయ పార్టీ అభ్యర్థులు ఎవరు వచ్చినా కాదనకుండా వారిచ్చే తైలాలను స్వీకరిస్తున్నారు. కులాల వారిగా ఓట్లను కొల్లగొట్టేందుకు అభ్యర్థులు పోటీపడి తాయిలాలు ప్రకటిస్తున్నారు. ఈ తతంగం ఎన్నికల అధికారులకు తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా కొనసాగు తుంది. దీనితో పరిగి రాజకీయాలు రసవత్తరంగా మారాయి. చివరకు ఓటరు ఎవరి వైపు నిలుస్తారో చూడాలి ?

నియోజకవర్గపట్ల విజన్ ఉన్న నాయకుడు రోహిత్ రెడ్డి

- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి

నవతెలంగాణ-తాండూరు

తాండూరు ప్రాంతం అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు పరితపిస్తూ ఒక విజన్ ఉన్న నాయకుడు రోహిత్‌రెడ్డిని ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోహిత్ రెడ్డికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, అన్ని వర్గాల ప్రజలు ఓటు వేయాలని కోరారు. కొంతకాలంగా బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఊరు, గ్రామం, వాడ ప్రచారం నిర్వహించామని రోహిత్ రెడ్డి మరొకసారి గెలిస్తే ప్రతీ మండల కేంద్రంలో బీసీ భవనాలు ఏర్పాటుకు హామీ ఇచ్చారని కులవృత్తుల వారికి ప్రాధాన్యత కల్పిస్తామని నిరుద్యోగుల కు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. గెలుపుతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తారని ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, బీసీ భవన్‌లకు శంకుస్థాపనలు చేయడమే కాకుండా వాటికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి టెండర్లకు పిలిచారని తెలిపారు. వేల మంది నిరుద్యోగులకు గ్రూప్ వన్‌టూ త్రీ, పోలీస్‌లకు ఉద్యోగాలకు ఉచిత శిక్షణా కేంద్రాలను తాండూర్‌లో ఏర్పాటు చేశారని ఇంకొక్కసారి గెలిస్తే తాండూర్ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటామని తాండూర్ అభివృద్ధి జరగాలంటే రోహిత్‌రెడ్డి లాంటి నాయకుని గెలిపించుకుంటే తాండూర్‌లో ఉన్న యువతతో పాటు కులవృత్తుల వారికి ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ముందుంటారని తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో బీసీ భవనాలు, నామినేటెడ్ పదవుల్లో 70 శాతం సబ్బండ వర్గాలకే ఇచ్చారని తెలిపారు.



కారు గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధిని కల్లారా చూద్దాం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి దంపతులు

నవతెలంగాణ-తాండూర్ రూరల్

కారు గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధిని కల్లారా చూద్దామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దంపతులు రోహిత్‌రెడ్డి, ఆర్తిరెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు మండలం కరణ్‌కోట గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఎన్నికల కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించినట్లయితే తాండూరు అభివృద్ధిని కల్లారా చూడొచ్చన్నారు. 58



ఏండ్లలో కాంగ్రెస్ అభివృద్ధి చేయలేదని 3ఏండ్లలో తాండూరు అభివృద్ధి కోసం నిరంతరం రోహిత్‌రెడ్డి చేశారన్నారు. మరో మారు కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో



గ్రామ సర్పంచ్ వీణా హేమంత్, బోయ అశోక్‌కుమార్, పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

'చెరుకు రైతు గుర్తుకు ఓటు వేద్దాం'

నవతెలంగాణ-తాండూరు రూరల్

చెరుకు రైతు గుర్తుకు ఓటు వేద్దాం రైతుల బాధలు తీరుద్దామని భారత చైతన్య యువజన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురం రామచంద్రయ్య అన్నారు.



మంగళవారం తాండూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. చెరుకు రైతు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే సామాజిక తెలంగాణ సాధన కోసం కృషి చేస్తామన్నారు. తెలంగాణ ప్రజలు కన్నా 60 ఏండ్ల కల నెరవేరే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో తీసుకపోదామని చెరుకు రైతు గుర్తుకు ఓటు వేసి మద్దతు ఇవ్వాలన్నారు. భారత చైతన్య యోజన సంఘం నాయకులున్నారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి





- తాండూర్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు

నవతెలంగాణ-తాండూరురూరల్

ఎన్నికల నిర్వహణకు సామాగ్రితో పాటు ఈవీఎం బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని తాండూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం తాండూర్ మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో ఏర్పాట్ల కోసం సిద్ధం చేసిన సామాగ్రిని పరిశీలించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తాండూర్ నియోజకవర్గంలో మొత్తం 269 పోలింగ్‌స్టేసన్‌లకుగాను సరిపడే సామాగ్రిని సిద్ధం చేశామన్నారు. ఒక్కొక్క పోలింగ్ స్టేషన్‌లో నలుగురు సిబ్బందిని కేటాయించారన్నారు. ఈ సామాగ్రిని నేడు సెయింట్ మార్క్స్ హైస్కూల్లో పంపిణీ చేశారన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం ప్రతి ఓటరూ ప్రజా ప్రతినిధి సహకరించి స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వాణ పూర్తి చేయాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘణ చేస్తే 324 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

'రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి'





నవతెలంగాణ-పరిగి

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పరిగి నియోజక వర్గ మైనార్టీసెల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ అయుబ్ అన్నారు. మంగళవారం పరిగి మండల పరిధిలోని ఖుదావందపూర్ గ్రామంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారంలో కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఎండీ అయూబ్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ఉపాధి కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మరోసారి ప్రజలను మోసం చేసేందుకే సీఎం కేసీఆర్ కొత్త మేనిఫెస్టో తీసుకొచ్చారన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని గుర్తుచేశారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామఅధ్యక్షులు ఎండీ మహమూద్, మా జీ ఎంపీటీసీ రఘువీరరెడ్డి, యువ నాయకులు నల్లోల్ మల్లేష్, కృష్ణయ్య, ఫిరోజ్, సద్దాం, అఫ్రోజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్‌దే విజయం



- బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-చందానగర్

రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్‌దే హైట్రిక్ విజయమని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని మై హెూమ్ జ్యూవెల్, సాయిరాం టవర్స్, భానుటౌన్‌షిప్ అపార్ట్‌మెట్స్ వాసులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా అరెకపూడి గాంధీ పాల్గొని మాట్లాడుతూ..దీప్తి శ్రీనగర్ రూపురేఖలు మార్చామన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేకి కాంగ్రెస్

- రైతు బాంధవుడు కేసీఆర్ మంచిరెడ్డి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-తుర్కయంజాల్

రైతు వ్యతిరేకి కాంగ్రెస్ అని, రైతు బాంధవులు కేసీఆర్ అని బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ గ్రామంలో మంగళవారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ సభ్యులు కాకుమాను మరియమ్మ చిన్నయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. కమ్మ గూడెంలో రోడ్లు శాంక్షన్ అయినా మున్సిపాలిటీ కౌన్సిలర్లు తనకు పేరు వస్తది అని వాటిని కానీయకుండా ఆపారని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ నాయకులు రైతు వ్యతిరేకులు అన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. కారు గుర్తుకు ఓటేసి తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రైతు బంధు జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు పోరెడ్డి నర్సింహ రెడ్డి, బ్యాంక్ డైరెక్టర్ లు జక్క రాంరెడ్డి, సామ సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, గుర్రం చంద్రశేఖర్ రెడ్డి, పోలిశెట్టి ప్రేమ్ కుమార్, గుండ్ల రాజిరెడ్డి, ఆరోగ్యరెడ్డి, చందు. తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

రామోస్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జాతీయ చైర్మన్ తౌట్ రెడ్డి సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రాముఖ్యత సభ్యులందరికీ వివరించారు. ఓటు వజ్రాయుధం లాంటిదని తెలిపారు. అందరూ ఓటు వేసి మంచి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ దండ సంపత్ రెడ్డి, రామ్ రెడ్డి, తెలంగాణ స్టేట్ చైర్మన్ వి.తిరుపతిరెడ్డి, తెలంగాణ స్టేట్ వర్కింగ్ చైర్మన్ జి. వి. రమణరావు, హనుమకొండ జిల్లా జనరల్ సెక్రెటరీ క్రాంతి కుమార్, జనగామ జిల్లా చైర్మన్ మరపక కుమార్, హనుమకొండ జెయింట్ సెక్రటరీ కోతి రవీందర్, ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ నరసింహ, రంగారెడ్డి జిల్లా చైర్మన్ కొమ్ముల శ్యామ్, శేరిలింగంపల్లి మండల్ చైర్మన్ సూర్య కుమార్, గ్రేటర్ వరంగల్ జనరల్ సెక్రెటరీ పి.సురేందర్, కవిత, తదితరులు పాల్గొన్నారు.

గులాబీ మయమైన పెద్ద అంబర్ పేట

- దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

ఎన్నికల ప్రచారానికి మంగళవారం చివరి మజిలీ కావడంతో వేలాది మంది కార్యకర్తలు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దండెం రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద అంబర్‌పేటలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపు కోసం కదం తొక్కారు. ఈ సందర్భంగా దండెం రామిరెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమానికి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పెద్దపీట వేశారని తెలిపారు. మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. ఈ సారి ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్స్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో మళ్ళీ కారుదే హవా?

రెండు సార్లు అధికారం ఇచ్చాం, మూడోసారి మార్పు తీసుకువస్తామని విర్రవీగుతున్న బీజేపీ, కాంగ్రెస్‌లు క్షేత్ర స్థాయిలో మాత్రం ఆ ఊపు, ఉత్సాహం కన్పించడం లేదని ఓటర్లు అంటున్నారు. వేడి నీళ్లకు చన్నీళ్లు తోడు అన్నట్లు నాయకులు కిందస్థాయి నాయకులను, కార్యకర్తలను కలుపుకుపోతేనే పార్టీ కి బలం చేకూరుతుంది. కానీ అంతా మా ఇష్టం మమ్మల్నే చూసి జనాలు ఓట్లేస్తారు అనే భ్రమలో ఉంటే మాత్రం చెజేతులా ఓటమిని కొనితే చ్చుకున్నట్లేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



- ప్రభావం చూపలేకపోతున్న కాంగ్రెస్, బీజేపీలు
- అభ్యర్థుల ఒంటెద్దు పోకడలతో తీవ్ర నష్టం

బీజేపీ, కాంగ్రెస్‌లు బలమైన క్యాడర్, ఓటర్లు, సామాజిక వర్గం ఉన్నప్పటికీ వాటిని తమకు అనుకూలంగా మార్చుకోవడంలో మాత్రం విఫలమవుతున్నారు. రెండు డివిజన్‌లలో మూడు సార్లు కార్పొరేటర్‌గా గెలుపొందిన జగదీశ్వర్‌గౌడ్ దంపతులు కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే బరిలో ఉన్నారు. అయితే విరామం లేకుండా తిరుగుతున్నప్పటికీ నియోజక వర్గం మొత్తం ప్రచారం నిర్వహించి కవర్ చేయలేక పోయారని కొన్ని డివిజన్ల ప్రజలు చెప్తున్నారు. టికెట్ దక్కించుకున్నప్పటి నుండి ఇప్పటి వరకు లింగంపల్లి, చందానగర్, కొండాపూర్ డివిజన్‌లలో కొన్ని కాలనీలు, బస్తీలకు ఇప్పటివరకు వెళ్లలేకపోయారు. మరో వైపు బీజేపీది అదే పరిస్థితి. ఇద్దరు బీసీ వ్యక్తులు, స్థానికులు కావడంతో ఇద్దరు ఓట్లు చీల్చుకుంటే తామే మళ్ళీ గెలిచేదని బీఆర్ఎస్ వాళ్ళు అంటున్నారు. స్థానికుల తరుపున రెండు పార్టీల వారు పోటాపోటీగా ప్రచారాలు చేసుకుంటున్నప్పటికీ అది అధికార పార్టీకి ధీటుగా ఉందా అని పరిశీలకులు భావిస్తున్నారు.

కొంప ముంచనున్న గౌడ సామజిక వర్గం..

కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ సామజిక వర్గం కావడంతో ఆ సామజిక వర్గం ఓట్లు తనకేనని అనుకుంటున్నారు. అయితే జగదీశ్వర్ గౌడ్‌కు తన కులమే తనకు శాపమా అన్నట్లు కొందరు వ్యవహరిస్తుండడంతో మిగతా కులాల వారు పురనాలోచనలో పడుతున్నారు. ఆలు లేదు సూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లు టికెట్ దక్కిందే తదువు ఆ సామజిక వర్గం మేమే గెలిచామన్నట్టు విర్రవీగుతుందడంతో స్థానికంగా చర్చ మొదలైంది. కాగా ప్రభుత్వం నుంచి ఎక్కువ లబ్ది పొందింది మాత్రం ఆ సామజిక వర్గమేనని, అయితే ఇపుడు పోటీలో ఉన్న జగదీశ్వర్‌గౌడ్‌కు మద్దతునిస్తున్న వారందరూ ఎక్కువగా బిఆరెస్ లోనే ఉండడంతో పాటు వారు ఎటువైపు మొగ్గుచూపుతారనే విషయంపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. కొందరు కీలక వ్యక్తులు బీఆర్ఎస్‌లోనే ఉండి పరోక్షంగా కాంగ్రెస్‌కు మద్దతునిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. వీరి వ్యవహారం వలన అభ్యర్థికి నష్టమే తప్ప లాభం లేదని పరిశీలకులు భావిస్తున్నారు.

బీజేపీది మరో దారి..

జాతీయ వాదంతో పాటు, బీసీ ముఖ్యమంత్రి అని ప్రకటించిన బీజేపీ పార్టీ అనుకూలతలను ఆ పార్టీ అభ్యర్థి సానుకూలంగా మలుచుకోవడంలో పూర్తిగా విఫమయ్యారని సదరు కార్యకర్తలు అంటున్నారు. ఇక్కడ కూడా యాదవ కులం ఓట్లు మాత్రమే కొంత వరకు ప్రభావితం చేస్తున్నప్పటికీ పూర్తిగా సద్వినియోగం చేసుకోవడంలోను, అందరిని కలుపుకుపోవడం లోనూ అభ్యర్థి పూర్తిగా ఒంటెద్దు పోకడలు కొంప ముంచునున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

మళ్ళీ కారుదే హవా.?

ప్రత్యర్థి పార్టీల బలా బలాలను బేరీజు వేసుకుంటూ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారంలో దూసుకుపోతున్నాడు. ఎక్కడ వ్యతిరేకత ఉందో దాన్ని సరిచేసుకుంటూ, అసంతృప్తులను బుజ్జగిస్తూ, తాయిలాలు ముట్టజేప్త తనకు అనుకూలంగా మార్చుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు ఆ పార్టీ నాయకులు అంటున్నారు. ఎన్ని ఆరోపణలు ఉన్నప్పటికీ ఒక సారి అందరితో చర్చించి అనుమానాలను నివృత్తి చేసుకోవడంలో సఫలీకృతం అయ్యారని, మళ్ళీ అధికారం మాదనే ధీమాలో బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

అందరూ ఓపికగా, సమయస్ఫూర్తితో విధులలో పాల్గొనాలి

- వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

అందరూ ఓపికగా, సమయస్ఫూర్తితో విధులలో పాల్గొనాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి సూచించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్నా రూట్ అధికారులు, పోలీస్ అధికారులతో ఎస్పీ మంగళవారం సమావేశం నిర్వహించారు. సిబ్బందికి పోలింగ్ రోజు బందోబస్త్ వివరాలను వివరించారు. ముఖ్యంగా రూట్ మొబైల్ అధికారులు అప్రమతంగా ఉంటూ అందరు అధికారులతో సమన్వయంతో కలసి పని చేయాలనీ, సున్నితమైన, అతి సున్నితమైన గ్రామాలలో బందోబస్త్ నిర్వహించే పోలీస్ అధికారులు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలించాలని, సీసీటీవీల పర్యవేక్షణలో పోలింగ్ జరుతున్న విషయాన్నీ ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ఎవ్వరూ కూడా పోలింగ్ స్టేషన్‌లలోకి సెల్ ఫోన్ లు, కెమెరాలు, వీడియో రికార్డర్లు తీసుకోని వెళ్లకుండా చూడాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో శాంతి భద్రతలకు విఘతం కల్గించే ఫోటోలు, వీడియోలు, పుకార్ల పైన పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డీటీసీ అదనపు ఎస్పీ మురళీధర్, వికారాబాద్ డీఎస్పీ నర్సింహులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా గడ్డం ప్రసాద్ ప్రచారం

ధరూర్‌లో వికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రసాద్‌కుమార్ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఆయన కూతురు అనన్య బంట్వారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి











హత్య చేసేందుకు కుట్ర చేసిన వ్యక్తికి జైలు శిక్ష

- రూ.5 వేలు జరిమానా
- నిందితుడికి శిక్షణ ఖరారు చేసిన ఇబ్రహీంపట్నం స్పెషల్ కోర్ట్

నవతెలంగాణ-యాచారం

భూతగాదాల్లో హత్య చేసేందుకు కుట్ర చేసినా ఓ వ్యక్తికి జైలు శిక్ష పడిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్‌లో మంగళవారం జరిగింది. సీఐ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం భూ తగాదాలలో ఓ వ్యక్తిని హత్య చేసేం దుకు కుట్ర పన్ని వ్యక్తికి కట్టిన కారాగార శిక్ష, రూ. 5 వేల జరిమానా విధించారు. ఈ ఘటన పోలీస్ స్టేషన్ పరిధిలో గడ్డ మల్లయ్య గూడలో జరిగింది. గడ్డమల్లయ్యగూడ గ్రామస్తుడు ఆర్ల శ్రీశైలం అదే గ్రామానికి చెందిన గౌడ జంగయ్యను పక్క పొలం విషయంలో భూతగాదాల కారణంగా హత్య చేసేందుకు కుట్ర పన్నాడు. 2020 సంవత్సరం సంబందించిన కేసు కోర్టులో నేరం రుజువైనది శ్రీశైలంకు రూ.5వేల జరిమానా విధించారు. ఇబ్రహీంపట్నం స్పెషల్ కోర్ట్ జడ్జి శంకర్ శ్రీదేవి నిందితుడికి శిక్ష ఖరారు చేశారని సీఐ పేర్కొన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి



- డీటీసీ అడిషనల్ ఎస్పీ మురళీధర్

నవతెలంగాణ-తాండూర్ రూరల్

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని డీటీసీ అడిషనల్ ఎస్పీ మురళీధర్ అన్నారు. మంగళవారం కర్ణాటక నుండి ఎన్నికల విధులకు హాజరైన ఇద్దరు జైలు వార్డెన్ 29 మంది హెూంగార్డులకు తాండూరు మండలం కరణ్ కోట సీసీఐ ఫ్యాక్టరీ అతిథి గృహంలో ఎన్నికల విధులపైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ..గ్రామాల్లో ఎన్నికలు జరిగే సమయంలో 144 సెక్షన్ పక్కాగా అమలు చేయాలన్నారు. పోలింగ్ బూత్‌కు 100 మీటర్ల దూరంలో ఉండేటట్లు 'ఏ' నిబంధన అమలు కావాలన్నారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి అలసత్వం వహించకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి జరుగుతున్న సరళనిపై అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో తాండూర్ రూరల్ సీఐ రాంబాబు, కరణ్ కోట ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ పాలనలో పేదల జీవితాలు దుర్భరం'




నవతెలంగాణ-దుండిగల్

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పేద ప్రజలకు మౌలిక సౌకర్యాలతో పాటు అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, బిఆర్ఎస్ పాలనలో పేద మధ్య తరగతి కుటుంబాల పరిస్థితి దుర్భరంగా మారిందని కుతుబుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత రెడ్డి తెలిపారు. దుండిగల్ మునిసిపాలిటీ బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియజేయడంతో కొలను హనుమంత్ రెడ్డి ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తప్పకుండా మౌలిక వసతులతో పాటు అభివృద్ధి పట్ల అండగా ఉండి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ముగిసిన ప్రచారం.. మూగబోయిన మైక్‌లు

- ఎన్నికల ప్రచారానికి తెర
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- మరో ఐదు రోజుల్లో తేలనున్న అభ్యర్థుల భవితవ్యం



నవతెలంగాణ-తాండూర్‌రూరల్

ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ముమ్మర ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఇక్కడ చూసిన ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారం చేస్తూ ప్రజల్లో దూసుకు పోయారు. ఒక్క ఛాన్స్ అంటూ ఓటర్ దేవుళ్లను అభ్యర్థించారు. అంతేకాకుండా గ్రామాల్లో ఆయా పార్టీల నాయకులు ప్రచారం నిర్వహిస్తూ హెూరెత్తించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల నగరమోగి 50 రోజులు గడుస్తుంది. 2 నెలలుగా తాండూరు మండలంలో ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు ఒక పార్టీ మూడు దఫాలు ఒక్కొక్క గ్రా మంలో నిర్వహిస్తే మరో పార్టీ రెండు దఫాలో ప్రచారం నిర్వహించారు,. ప్రచారానికి మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి తెర పడింది. 50 రోజులుగా నువ్వా నేనా అన్నట్టు ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికలకు ఒక్కరోజే గడువు ఉండడంతో ఓటర్ మహాశయులను ప్రసన్నం చేసేందుకు మద్యం, డబ్బుతో ముంచేస్తున్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు గెలిచినందుకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టేందుకు వెనకాడడం లేదని ప్రచారం కొన సాగుతుంది. తాము ఎలాగైనా గెలవాలని అభ్యర్థులు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ప్రతిపక్షంలో ఉన్న నాయ కులను సైతం భారీగా డబ్బులు, పదవులను ఎరగి చూపి రా త్రికి రాత్రే తమవైపు మలుచుకుంటున్నారు. పోటాపోటీగా ఎన్నికల ప్ర చారానికి ఇరు వర్గాల పార్టీలకు హాజరైన ఓటర్లు ఎవ రికి పట్టం కట్టనున్నారో మరో 5 రోజుల్లో తేలనుంది. ఉత్కంఠంగా కొనసాగిన ప్రచారం ఏ అభ్యర్థి ఎమ్మెల్యే గా గెలుస్తారో అన్న ఆశతో. ఎదురు చూస్తున్నారు. ఈ సారి పోటా పోటీగా ఎన్నికల మానిఫెస్టో ఉన్నాయి. ఇక ఓటర్లు ఎవరి వైపు ఉన్నారనేది మరో 5 రోజుల్లో అభ్యర్థుల భవితవ్యం బయటపడనుంది.

ఓడిపోతామనే భయంతోనే దాడులు



- రైతుల కడుపుగొడుతున్న కాంగ్రెస్
- కోట్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కోట్‌పల్లి

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యక్రమంలో సోమవారం రాత్రి కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యాలయంలో దాడులు చేయడం సరికాదని కోట్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కరీంపూర్‌లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు అనీల్ మాట్లాడుతూ..ప్రశాంతమైన వికారాబాద్‌లో ఎన్నడూ లేని విధంగా పార్టీ కార్యాలయం వద్ద ఇలాంటి ఘటన జరగడం సమంజసం కాదని తెలిపారు. ఎంపీ రంజిత్ రెడ్డి స్థానిక నాయకులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుంటుంటే ఓటమిని అంగీకరించిన కాంగ్రెస్ నాయకులు గుండాయిజం చేయడం సరికాదన్నారు. 2014 నుండి ఇప్పటివరకు ఒక్క కేసు కూడా చేయని ఎమ్మెల్యేపై భౌతిక దాడులు చేయడం వ్యక్తి గతంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. వికారాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. రైతుల పక్షపాతిగా పనిచేస్తున్న ప్రభుత్వం రైతుబంధు డబ్బులు వేస్తుంటే ఓడిపోతామనే భయంతో కాంగ్రెస్ నేతలు ఆపివేయడ సరికాదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాంచందర్ రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మల్లన్న, రైతుబందు మండలాధ్యక్షుడు సాయన్న, ఎంపీటీసీ బందయ్య, నాయకులు దశరథ్ గౌడ్, నరేందర్ రెడ్డి, గౌరి శంకర్, అశ్విన్ రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి




నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో మహాత్మా జ్యోతిరావు పూలే 113వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి ఎం. శ్రీనివాసరావు, కేకే. ఉన్నికృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకే. ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు పూలే చేసిన సేవలను వివరించారు. నాటి మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాటం చేసి విద్యాలయాలు స్థాపించారని పేర్కొన్నారు. బాలికలకు చదువు కోసం ఎనలేని కృషి చేశారని చెప్పారు. బ్రిటిష్ వారు ఏర్పాటు చేసిన హంటర్ కమిషన్ దగ్గర విద్య ఏ విధంగా ఉండాలో ఆనాడే శాస్త్రవిజ్ఞానంతోనే ముందుకు సాగాలని చెప్పారు. పూలే సిద్ధాంతాలను అంబేద్కర్ ఆచరిస్తూ ఆయన అడుగుజాడల్లో నడిచి దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని చెప్పారు. శివన్నారాయణ మాట్లాడుతూ.. నాటి దుర్మార్గాలకు వ్యతిరేకంగా పేద ప్రజల హక్కుల రక్షణ కోసం అనేక విధాలుగా కృషి చేశారని చెప్పారు. గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ పూలే తాను చదువుకోవడమే కాకుండా తన భార్యను చదివించి టీచర్‌గా తయారు చేసి బాలికల కోసం ఎన్నో పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఆమె మొట్టమొదటి మహిళా టీచర్‌గా పేరుగాంచారని అన్నారు. అటువంటి మహనీయుని ఆశయాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో కోమటి రవి, చంద్రశేఖర్, అశోక్, గౌసియా, అంజలి, జయరాజ్, శివన్నారాయణ, శ్రీనివాస్, నర్సింగరావు, ఆర్. ఎస్. ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల తీర్పు ఎటువైపో..?

- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- మూగబోయిన ఎన్నికల ప్రచార మైకులు
- ప్రజలతో మమేకమైన బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం), బీజేపీలు
- ప్రధానంగా డబ్బు, మద్యం పంపకాలపైనే దృష్టి కేంద్రీకరణ
- పేదల తరపున ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని సీపీఐ(ఎం) పిలుపు
- ఎర్రజెండా సాధించిన విజయాలపై ప్రజలకు వివరణ



నవతెలంగాణ-యాచారం

జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు ఎవరికీ పట్టం కడతారోననే అంశం చర్చనీయమైంది. పట్నం గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో నిన్నటితో బోరునా మొత్తుకున్న మైకులు మూగపోయాయి. పార్టీల బహిరంగ ప్రచారానికి ఎన్నికల కమిషన్ తెరదించింది. నియోజకవర్గ వ్యాప్తంగా చేసిన అభివృద్ధిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డిరంగారెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు, రేషన్ కార్డులు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాయని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య ప్రచార జోరును పెంచారు. పెంచిన నిత్యవసర ధరలతో సామాన్యులపై వేసిన భారాలపై , ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్, బీజేపీలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఓటర్లకు వివరించారు. అదేవిధంగా ప్రజా పోరాటాలతో సీపీఐ(ఎం) సాధించిన విజయాలపై కూడా ప్రజలకు వెల్లడించారు. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం), బీజేపీ లు తమకు ఓట్లు వేయాలని ప్రజలతో మమేకమయ్యారు. ఓటు వేయడానికి ఒక్కరోజు ఉండడంతో నాయకులు మాత్రం డబ్బు, మద్యం పంప కాలపైనే దృష్టి పెడుతున్నారని స్థానికులు చర్చించు కుంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మద్యం, డబ్బుతో ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని గ్రామాలలో జోరుగా చర్చ జరుగుతోంది. అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిషన్ రెడ్డి చేసిన అభివృద్ధిపై గెలుపు నాదేనని ఆశిస్తున్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు ఎక్కడ నెరవేరలేదని, ప్రజలంతా అసంతృప్తితోనే ఉన్నారు. ఈ ఎన్నికల గాలిని మొత్తం హస్తం వైపు ఉందని మల్‌రెడ్డి రంగారెడ్డి విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. పేద ప్రజల తరపున పోరాటాలు, సాధించిన విజయాలు, ప్రభుత్వాల వైఫల్యాలు ప్రజలకు తెలియజేస్తూ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య వైపై ఓటర్లంతా ఉన్నారనీ, వారంతా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటే వేస్తారని వ్యక్తం చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఎన్నికల్లో ఎర్రజెండా ప్రభావితం కనబడుతుందని స్థానిక ప్రజలు చర్చించు కుంటున్నారు. ఏదేమైనా 30న జరిగే అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిర్లప్తం కానుంది. ఇబ్రహీంపట్నం గడ్డమీద ఏ జెండా రెపరెపలాడుతుందో వేచి చూడాలి.

ఇబ్రహీంపట్నంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- అభివృద్ధిని ఆశీర్వదించి పట్టం కట్టండి
- బీఆర్ఎస్ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు కొప్పు జంగయ్య

నవతెలంగాణ-ఆదిభట్ల

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు కొప్పు జంగయ్య ఆశా భావం వ్యక్తం చేశారు. మంగళవారం నేటితో ప్రచారం ముగిస్తున్న నేపథ్యంలో ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీ పటేల్‌గైడలో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పాల్గొన్ని మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేండ్లలో ఎంతో అభివృద్ధి సాధించామనీ, వచ్చే కొత్త సంవత్సరంలో రేషన్ కార్డులు, దళితబంధు, ఇల్లు కట్టుకోవడానికి ఇంటి స్థలం ఇప్పిస్తా మన్నారు. బీఆర్ఎస్ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు కొప్పు జంగయ్య మాట్లాడుతూ ఇతర పార్టీలు చెప్పే మోసపూరిత హామీలు నమ్మవద్దనీ ప్రజల మధ్యే ఉంటూ ప్రజల శ్రేయస్సు కోసమే తపించే నాయకుడనే గెలిపించండని కోరారు. మద్యం, డబ్బులు శాశ్వతం కాదనీ,అభివృద్ధికి పెద్దపీట వేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే ఆశీర్వదించి ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ కోరే కలమ్మ జంగయ్య, కౌన్సిలర్ నారని మౌనిక సుధాకర్‌గౌడ్, కో-ఆప్షన్ మెంబర్స్ పల్లె గోపాల్‌గౌడ్, షేక్ అబేదా మీరా సాబ్, ఆదిభట్ల మున్సిపాలిటీ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పొట్టి శ్రీకాంత్, పాశం రవీందర్‌గౌడ్, డొంకని బాలకృష్ణ, గజ్జెలలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బహుజనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు జ్యోతిబా ఫూలే

- జ్యోతిరావ్ ఫూలే ఆశయాలను నేటితరం యువత కొనసాగించాలి
- అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్

నవతెలంగాణ-చేవెళ్ల

బహుజనలకు విద్యనందించి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు జ్యోతిబా ఫూలే అని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ప్రజలకు విద్యా బోధన చేసిన మహనీయుడు జ్యోతిరావ్ ఫూలే అని, ఆయన అశయాలను నేటితరం యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. బీసీల అభివృద్ధికి ఆయన కృషి చేసిన ఎనలేనిదని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తమ జీవితంలో మహాత్మా జ్యోతిరావు పూలేని గురువుగా ప్రకటించుకున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.



ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బ్యాగరి ప్రభాకర్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం చేవెళ్ల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్, చేవెళ్ల అంబేద్కర్ సంఘం సభ్యులు మద్దెల జంగయ్య రవీందర్, బ్యాగరి అజయ్, బ్యాగరి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల మాటలతో మోసపోవద్దు

- తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలి
- హస్తం గుర్తుకు ఓటేసి, ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-మంచాల

బీఆర్ఎస్ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రతి ఒక్క రూ హస్తం గుర్తుకు ఓటేసి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలనీ కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు రావుల భాషా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్‌ను అడు పెట్టుకుని, ముఖ్య మంత్రి అయ్యి తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తానని మాయ మాటలు చెప్పి, ధనిక రాష్ట్రాన్ని తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చరని దుయ్యబట్టారు. పదేండ్ల నుంచి మాయ మాటలు చెబుతూ ప్రజలను మోసం చేయడం తప్పా, ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాయ మాటలు విని ఎవ్వరూ మోస పోవద్దన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల మాజీ సర్పంచ్‌లు ఎస్.పాండు, ఏ.యాదయ్య నాయకులు కె.బుగ్గ రాములు, ఎం.జంగయ్య గౌడ్, వి.రమణ రెడ్డి, ఏ.రాజు గౌడ్, ఆర్.చంద్రయ్య, సురేష్, వి.కుమార్, ఆర్.రాఘవ, ఎం.శ్రీనివాస్, జే.జగన్ తదితరులు పాల్గొన్నారు.

గులాబీ గెలుపును ఎవ్వరూ ఆపలేరు

- నోముల సర్పంచ్ పల్లాటి బాల్‌రాజ్, బీఆర్ఎస్ గ్రామధ్యక్షులు బత్తుల కరుణాకర్ రెడ్డి



నవతెలంగాణ-మంచాల

తెలంగాణ రాష్ట్రంలో, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గులాబీ గెలుపును ఎవ్వరూ ఆపలేరనీ, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నోముల సర్పంచ్ పల్లాటి బాల్ రాజ్, బీఆర్ఎస్ గ్రామధ్యక్షులు బత్తుల కరుణాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నోముల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ పదేండ్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు ఉపయోగ పడే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, నేరుగా అందే విధంగా తగు చర్యలు తీసుకున్నాని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని చెప్పారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి, ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతక్రింది చక్రపాణి, ఉపసర్పంచ్ దూసరి లావణ్య చెన్నయ్య గౌడ్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి గంట విజయ్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు నల్ల ప్రభాకర్, బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ప్రచార కార్యదర్శి చింతక్రింది వీరేశ్, వార్డు సభ్యులు సుగుణమ్మ గణేష్, చిత్రం సునీత రమేష్, నాయకులు మంగలారం రాములు, మోకిల్ల బుచ్చిరెడ్డి, చింతక్రింది జంగయ్య, బీఆర్ఎస్ మాజీ గ్రామాధ్యక్షులు పల్లాటియాదగిరి పాల్గొన్నారు.

ఫార్మాసిటీతో యువతకు ఉద్యోగ అవకాశాలు

- నా బలగమే నన్ను గెలిపిస్తుంది
- ఓటు వేసే ముందు ఆలోచించి వేయాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- సెంటిమెంట్‌లో భాగంగా చివరి రోజూ యాచారంలో రోడ్ షో



నవతెలంగాణ-యాచారం

ఫార్మాసిటీతో ఈ ప్రాంత యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం చివరి రోజు కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచార రోడ్ షో నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థికి స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ శ్రేణులు బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ షో ను ఉద్దేశించి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా ఓటు వేసే ముందు ఆలోచించాలని, అభివృద్ధికి ఆటంకం కలిగించే వారిని ఓడిం చాలని సూచించారు. దళిత బంధు పథకం కింద అర్హులను గుర్తించి అందిస్తామని హామీనిచ్చారు. బీ.ఎన్.రెడ్డి నుండి మాల్ కేంద్రం వరకు నాలుగు లైన్ల రోడ్డు మంజూ రైందని గుర్తు చేశారు. ఇబ్రహీం పట్నంలో గులాబీ గెలుపును ఎవరు ఆపలేరని స్పష్టం చేశారు. తెలంగాణలో సీఎం కేసీఆర్, ఇబ్రహీంపట్నంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపు ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగో సారి గెలిచి వస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి పాశ్చ భాషా, పీఏసీఎస్ చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాజు నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, డైరెక్టర్లు, యాచారం మాజీ సర్పంచ్ మారోజు కళమ్మ శ్రీనివాసాచారి, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్



నవతెలంగాణ-చేవెళ్ల

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ర్యాలీ నిర్వహించారు. అనంతరం చేవెళ్ల గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యకర్తలు నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందనీ, నిద్రా హారాలు మాని అవినీతి ప్రభుత్వానికి చెక్ పెట్టే దిశగా కాంగ్రెస్ కార్యకర్తలంతా పనిచేయాలని పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనల్లో అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు, పెరిగి పోయాయని, దొరత నం పెరిగిపో యిందనీ, వీటికి స్వస్తి పలకాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ కోసం ఈ ఎన్నికలు వచ్చాయని, ఎక్కడా పొరపాటు చేయకుండా ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసేలా కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ హయాంలోనే సామాన్య జనులకు పూర్తిస్థాయి న్యాయం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే నిరుపేదల పార్టీ అని ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వంటి మహానుభావులు ప్రజల కోసం ఆసువులు భాషారనే విషయాన్ని అందరూ మర్చిపోవద్దన్నారు. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం మొత్తం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా మీ అమూల్యమైన ఓటును వేసి కాంగ్రెస్ గెలుపుతో ప్రగతికి మలుపు వచ్చే విధంగా మీ ఓటు హక్కుతో ఉందన్నారు. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాల్లో అరాచక పాలనకు అంతం పాడుతూ ప్రజల తీర్పుఉండాలని కోరారు. కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి సూచించిన సూచనలను తెలియజేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ఒక యుద్ధ సైనికుల్లా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చెయ్యి గుర్తుకు ఓటు వేయించి, భారీ మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్ కె. రామస్వామి, ఎం. ప్రభులింగం, సర్పంచ్‌లు బండారు శైలజాఆగిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, రమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ల/ దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు దవల్ గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, పెంటయ్య గౌడ్, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, డీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఓబీసీఎల్ ప్రెసిడెంట్ సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మహిళా మండలాధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మహిళా మండల ప్రధాన కార్యదర్శి సరిత, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు బల్వంత్ రెడ్డి, దుర్గ ప్రసాద్, ప్రభాకర్, పాండు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.







కాంగ్రెస్‌కు పట్టం కట్టండి

- కులవృత్తులను కాపాడుకుందాం
- కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు పాశం సురేందర్‌గౌడ్

నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీ పటేల్‌గూడాలో మంగళవారం కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు పాశం సురేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రచార కార్యాక్రమం చేపట్టారు.కాంగ్రెస్‌ను గెలిపించండి..అభివృద్ధికి పట్టం కట్టండి అంటూ ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దనీ, అరచేతిలో వైకుంఠం చూపిస్తూ, నిరుపేదల బతుకులతో ఆటలాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ ప్రకటించిన ఆరు కాంగ్రెస్ గ్యారంటీలు అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు.ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాల్టీ కౌన్సిలర్ కామాండ్ల యాదగిరి, కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షులు గౌని బాల్‌రాజ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ పొట్టి ఐలయ్య, మాజీ సర్పంచ్ భాస్కర్‌గౌడ్, బూత్ ఇన్‌చార్జి వెంకట్, కార్యకర్తలు, తదితరులున్నారు.

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు లబ్ది

- జడ్పీటీసీ అవినాష్‌రెడ్డి



నవతెలంగాణ-షాబాద్

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరుతోందని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని సంకేపల్లిగూడ, శేరిగూడ, సీతారాంపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుంచి షాబాద్ మండలంలో చందన్‌వెల్లి, సీతారాంపూర్‌లో పెద్ద పెద్ద కంపెనీలు ఏర్పాడ్డాయనీ, దీంతో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని తెలిపారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ మూడవసారి సీఎం కావాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మం డలాధ్యక్షుడు నర్సింగ్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు శ్రీనివాస్ గౌడ్, వెంకటయ్య, సర్పంచులు పాండురంగారెడ్డి, దర్శన్, మాజీ సర్పంచ్ సురేష్, నాయకులు రాజు, వేమారెడ్డి, సీతారాంరెడ్డి, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

- మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-చేవెళ్ల

బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని బీజేపీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆయన కొడుకు కేటీ రామారావులను బొంద పెట్టాలన్నారు. ఓడిపోతున్నామని తెలిసి పార్టీ నేతలకు భరోసా కలిపిస్తామ్మన్నారు. సీఎం చేవెళ్లకు ఎందుకు వొచ్చిండో అయనకే క్లారిటీ లేదన్నారు. కేవలం ఈ ఎన్నికల్లో కాండిడేట్‌ను గెలిపించుకోవడానికే వచ్చినట్టు ఉందన్నారు. 111 జీవో తీసేసి జీవో 69 తీసుకువచ్చి, మరికొన్ని రోజుల్లో 111 జీవోను పూర్తి స్థాయిలో మాస్టర్ ప్లాన్ చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే అభ్యర్థులు కేఎస్ రత్నం, తోకల శ్రీనివాస్ రెడ్డి, అందెల శ్రీరాములు, రవికుమార్ యాదవ్‌లు గెలబోతున్నట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో పార్టీ మండలాధ్యక్షులు పాండు రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంత రెడ్డి, పార్టీ నాయకులు శర్వలింగం, వెంకట్ రెడ్డి, వెంకట్ రామ్‌రెడ్డి, ఉమాశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.